జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 99 | అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ | పేజీలు : 8, | వెల రూ. 5, | గురువారం - 18 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

నేను ప్రధాని మోడీ హృదయంలో ఉన్నాను

మంగళగిరి,మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జనసేన ప్రజాప్రతినిధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమాలో పాల్గొన్న జనసేన అధినేత, ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..కష్టపడిన వారిని మరిచిపోబోమని తెలిపారు. హరిప్రసాద్ కు గుర్తింపు లభించినట్టే అందరికీ గుర్తింపు ఉంటుందనినామినేటెడ్ పోస్టులు ఉంటాయి.. కానీ ప్రతి ఒక్కరూ చైర్మన్ ప దవులు ఆశి స్తే కష్టమని చెప్పారు. మన పార్టీ అయినా సరే రౌడీయిజంతో భయపెట్టాలని చూస్తే పార్టీ నుండి బయటకే అని హెచ్చరించారు. ఐదు కోట్ల మంది ప్రజలు ఏకతాటిపైకి వచ్చి అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసిన మొత్తం 21 మంది గెలిచారని సంతోషం వ్యక్తం చేశారు. తాను నటించిన సినిమాల గురించి కూడా పెద్దగా మాట్లాడనని, కానీ ఇది ప్రజలకు సంబంధించిన విజయం కాబట్టి ఇవాళ మాట్లాడుతున్నానని తెలిపారు.ఇకపోతే, మిగతా..2లో

దోచేశారు మరో శ్వేతపత్రం

- 'ఐదేళ్లలో అడవులు, భూములు, ఖనిజ సంపద
- ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి
- విశాఖలోని స్టూడియో భూములు కొట్టేసేందుకు విఫలయత్నం
- 'భూ కబ్జా అంటేనే భయపడాలి'
- మరో శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి,: ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో సహజ వనరులు, అడవులు, ఖనిజ సంపద వింధ్వంసానికి గురైందని.. వైసీపీ నేతలు అన్నింటినీ దోచేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. సోమవారం సచివాలయంలో అటవీ, సహజ వనరులు, భూమి, గనుల వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేశారు. కాగా, ఇప్పటికే పోలవరం ప్రాజెక్ట్, రాజధాని అమరావతి, విద్యుత్ రంగంలో వరుసగా మూడు శ్వేతపత్రాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి.. తాజాగా నాలుగో శ్వేతపత్రం రిలీజ్ చేశారు. వైసీపీ హయాంలో నూతన విధానం ఏర్పాటు చేసుకుని మరీ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరు జిల్లాల్లో భూకబ్జాలు చేశారని మండిపడ్డారు.

ప్రకృతి సంపద, అడవులను దోచేశారని.. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడ్డారని ఆరోపించారు. భీమిలి ఎర్రమట్టి దిబ్బలను పూర్తిగా ధ్వంసం చేశారు. గనుల బాధితులు ముందుకొచ్చి ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పరిరక్షణకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అడవులను దోచుకున్న వారిని శిక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు.

మిగతా..2లో

కారుతో తిప్పుతూ మహిళపై ఉబర్ డ్రైవర్లు అత్యాచారం!

హైదరాబాద్, హైదరాబాద్ లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఉబర్ ఆటో డ్రైవర్ల బ్యాచ్ ఓ మహిళను బంధించి కారులో తిప్పుతూ ఆమెపై అత్యాచారం చేశారు. అల్వాల్ పరిధిలో ఈ ఘటన జరిగింది. అల్వాల్ పరిధిలో ఓ మహిళ అర్ధరాత్రి తన భర్తతో గొడవపడి ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్ ఓ ఉబర్ ఆటోలో వెళ్లింది. పోలీసులకు ఫిర్యాదు చేసి తిరిగి అదే ఆటోలో ఇంటికి వెళ్తుండగా, ఆటో డ్రైవర్, మరో ఇద్దరితో కలిసి ఆ మహిళను ఓ కారులో బలవంతంగా ఎక్కించారు. ఆ తర్వాత ఆ మహిళను కారులో తిప్పుతూ గ్యాంగ్ రేప్ చేశారు. వారి నుంచి తప్పించుకున్న మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదుతో పోలీసులు ఆటో డ్రైవర్ ను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన సంచలనం రేపింది. మహిళలు రాత్రుళ్లు రోడ్లపైకి వచ్చే పరిస్థితి లేదంటూ పలువురు అంటున్నారు. మిగతా..2లో

జగన్‌కు టైమొచ్చిందా !

బీజేపీకి కీలకంగా మారిన వైసీపీ..

విజయవాడ, ఏపీ రాజకీయాల్లో ప్రస్తుతం వైసీపీ పరిస్థితి గురించి చెప్పాలంటే ఏమంత ఆశాజనకంగా లేదనే చెప్పాలి. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికలు వైసీపీని దారుణంగా దెబ్బతీశాయి. 40 శాతం ఓట్లు సాధించినప్పటికీ.. కేవలం 11 సీట్లకే పరిమితమై ప్రతిపక్ష హోదా కూడా తెచ్చుకోలేకపోయింది. ఇక ఫలితాల తర్వాత పార్టీ శ్రేణుల్లో ఓ రకమైన నిస్తేజం అలుముకుందనే చెప్పాలి. వీటికి తోడు పార్టీ నాయకుల మీద కేసులు, కార్యకర్తల మీద అక్కడక్కడా జరుగుతున్న దాడులతో వైసీపీ కాస్త ఇబ్బందుల్లో ఉందనే చెప్పొచ్చు. వీటన్నింటి మధ్యనే.. వైఎస్ జగన్ వైసీపీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారనే సోషల్ మీడియా ప్రచారం కూడా జరిగింది. అయితే తాజాగా దేశ రాజకీయాల్లో జరిగిన తాజా మార్పులు.. వైసీపీకి కాస్త ప్లస్ పాయింట్‌గా మారాయని అనుకోవచ్చు .రాజ్యసభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి బలం తగ్గిపోయింది. తాజాగా నలుగురు బీజేపీ నామినేటెడ్ సభ్యుల పదవీకాలం పూర్తైంది. రాకేష్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్ సింగ్, మహేష్ జెఠ్మలాని అనే నలుగురు రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. దీంతో రాజ్యసభలో ఎన్డీఏ బలం 101కి పడిపోయింది. ఇక బీజేపీకి సొంతంగా రాజ్యసభలో 86 మంది సభ్యులు ఉన్నారు. ఇదే సమయంలో విపక్ష ఇండియా కూటమి బలం 87గా ఉంది. రాజ్యసభ మొత్తం సామర్థ్యం 245 కాగా.. ప్రస్తుతం సభలో 225 మంది సభ్యులు ఉన్నారు. దీంతో రాజ్యసభలో ఏదైనా బిల్లు ఆమోదం పొందాల్సి వస్తే 113 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతుంది. అయితే ఎన్డీఏ కూటమికి 101 మంది మద్దతు మాత్రమే ఉండటంతో.. ఇంకో12 మంది ఎంపీల సహకారం అవసరం అవుతుంది.దీంతో మిగతా..2లో

మచ్చుమర్రిలో బాలిక హత్య రిజర్వాయర్లోకి తోసేశారు

వంగలపూడి అనిత

నంద్యాల జిల్లా: మచ్చుమర్రిలో బాలిక హత్య కేసుపై హోం మంత్రి వంగలపూడి అనిత కీలక ప్రకటన చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు, గంజాయి అంశాల పై సీఎం సమీక్ష చేశారు నంద్యాల జిల్లా మచ్చుమర్రి, విజయనగరంలో జరిగిన ఘటనలు అత్యంత హేయం,

ఒక్క టీటీడీ చైర్మన్ పదవి కోసమే 50 మంది క్యూలో..!!

మెగా బ్రదర్స్‌కు పవన్ దిమ్మతిరిగే షాక్..

వాళ్లకు ఒక్క పదవి ఇవ్వను ?

మంగళగిరి,నా కుటుంబ సభ్యులెవరు టీటీడీ చైర్మన్ పదవి అడగలేదని... కానీ నా కుటుంబ సభ్యులు టీటీడీ చైర్మన్ పదవి అడిగారని ప్రచారంలో పెట్టారు.. అది కరెక్ట్ కాదన్నారు.మొన్నటి వరకు నాగబాబుకు టీటీడీ పదవి మిగతా..2లో

ఉద్యోగస్తులకు శుభవార్త బడ్జెట్‌లో మీ కోసం ఈ 3 ప్రకటనలు!

న్యూఢిల్లీ, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెలాఖరులో 2024-25 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాది ఆరంభం నుంచి వేతన జీవులు పన్ను విషయంలో కొంత ఉపశమనం, రాయితీలు ఆశిస్తున్నారు. అయితే మధ్యంతర బడ్జెట్ లో శ్రామికులకు నిరాశే ఎదురైంది.వేతన పన్ను చెల్లింపుదారులకు పన్ను ఉపశమనం కల్పించడం వల్ల వ్యయం పెరుగుతుందని, అంతిమంగా వినియోగం పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. పన్ను ఉపశమన చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందని, బడ్జెట్ సమర్పణకు ముందే తుది నిర్ణయం వెలువడే

ట్రంప్‌పై కాల్పులు ముందే ఊహించిన బాబా వంగా..!!

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గురించి తెలిసే ఉంటుంది. ఆయన కాలజ్ఞానాన్ని చాలా మంది నమ్ముతారు. ఆయన చెప్పినవి చాలా వరకూ జరిగాయని అంటారు. అయితే మనకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఉన్నట్టే బల్గేరియాలో కూడా కాలజ్ఞానం చెప్పే ఆవిడ ఉండేది.ఆవిడ ఇప్పుడు లేదు కానీ అప్పట్లో ఆమె చెప్పిన కాలజ్ఞానం నిజమవుతూ వస్తున్నాయి. దీంతో ఆమెను బాల్కన్స్ యొక్క నోస్ట్రడామస్ అని పిలుస్తుంటారు. నోస్ట్రడామస్.. ఈయనొక కాలజ్ఞాని. ఈయన చెప్పినవి కూడా చాలా వరకూ జరిగాయి. ఈయనలానే బాబా వంగా కూడా కాలజ్ఞానం చెప్పి బాగా ఫేమస్ అయ్యారు.

సర్కారు బీరువాలో రుణమాఫీ నిధులు..

- రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద టాస్క్ గా మారింది.
- రాష్ట్ర ఖజానాలో రుణమాఫీ తగినంత డబ్బులేకపోవడం
- కేంద్రం నుంచి నిధులు తెస్తుందా లేక కార్పొరేషన్ల ద్వారా ఆదాయం సృష్టిస్తుందా
- ఇందుకోసం ఫస్ట్ ఫేజ్ లో రూ.7వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేసుకుంది.
- రైతు రుణమాఫీపై రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటోంది

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలతో పాటు తాము అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను కంటిన్యూ చేస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగానే రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద టాస్క్ గా మారింది. రాష్ట్ర ఖజానాలో రుణమాఫీ తగినంత డబ్బులేకపోవడంతో ..ఈ పథకం కింద లబ్దిదారులుగా ఉన్న రైతులకు రుణమాఫీ ఎలా చేయాలనే అంశాలపై అనేక విధాలుగా ప్రయత్నాలు చేసింది. ఇందుకుగాను ప్రభుత్వానికి సుమారు రూ.30వేల కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అంత డబ్బును ఎలా సేకరిస్తుంది..? కేంద్రం నుంచి నిధులు తెస్తుందా లేక కార్పొరేషన్ల ద్వారా ఆదాయం సృష్టిస్తుందా ? ఇతర మార్గాల ద్వారా నిధులు సమకూర్చుతుందా అనే సందేహాలు ప్రతిపక్షపార్టీలతో పాటు అందరిలో కలిగింది.అయితే రేవంత్ రెడ్డి సర్కారు ఈవిషయంలో అత్యంత చాకచక్యంగా తెలివిగా వ్యవహ రించింది. పక్కా ప్రణాళిక వేసుకున్న ప్రభుత్వం రైతు రుణమాఫీని మూడు దఫాలుగా చెల్లిస్తామని ..మొత్తాన్ని ఆగస్ట్ నెలాఖరులోగా పూర్తి చేస్తామని

గోల్డ్ తీసుకున్న వారికి గుడ్‌న్యూస్..

తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన దగ్గర నుంచి అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురు చూస్తోన్న హామీ రైతు రుణమాఫీ అమలుకు సర్వం సిద్ధమయ్యింది. మరో 24 గంటల్లో ఈ హామీ అమలు కానుంది. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే.. ఒకేసారి 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఎన్నికల్లో విజయం సాధించి.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి.. ఆగస్టు 15 నాటికి 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించారు. దీనికి కేబినెట్ ఆమోదం తెలపడమే కాక.. జూలై 18 అనగా గురువారం సాయంత్రం నాటికి లక్ష రూపాయల లోపు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది ప్రభుత్వం. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా రూ.లక్షలోపు లోన్ ఉన్న అన్నదాతల అకౌంట్లో గురువారం సాయంత్రంలోపు డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో రైతులంతా రేపటి కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే రైతు రుణమాఫీకి సంబంధించి మరో కీలక అప్డేట్ తెలిసింది. బ్యాంకుల్లో బంగారం పెట్టి క్రాప్ లోన్ తీసుకున్నవాళ్లకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. వారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందని.. అయితే పాస్ బుక్ ఉంటేనే బంగారంపై తీసుకున్న లోన్‌కి రుణమాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు తెలిపారు. అంతేకాక అర్హులైన రైతులకు రేషన్ కార్డు లేకపోయినా రుణ మాఫీ చేస్తామన్నారు. అయితే ఎమ్మెల్యేలు, ఐఏఎస్ ఉన్నతాధికారులు, లక్ష రూపాయలు ఆపై జీతం తీసుకునే వారికి రుణమాఫీ ఉండదని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు బ్యాంకుల్లో 11.50 లక్షల మందికి రూ. లక్షవరకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. వీరి కోసం జూలై 18, గురువారం నాడు ఆరువేల కోట్ల రూపాయలు రిలీజ్ చేస్తున్నామన్నారు. తెలంగాణలో భూమి కలిగివున్న ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల పంట రుణమాఫీ వర్తిస్తుంది అని మంత్రి తుమ్మల తెలిపారు.

ఉద్యోగస్తులకు శుభవార్త బడ్జెట్‌లో మీ కోసం ఈ 3 ప్రకటనలు!

మొదటి పేజి తరువాయి

అవకాశం ఉందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు సూచించాయి. అయితే ఈసారి బడ్జెట్‌లో ఉద్యోగస్తులకు లబ్ది చేకూరేలా మూడు ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. అవి ఏంటో చూద్దాం..1. కొత్త పన్ను విధానంలో పన్ను చెల్లింపుదారులకు స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచే అవకాశాలను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, పాత పన్ను విధానంలో ఈ విషయంలో మార్పు వస్తుందనే ఆశలు పెద్దగా లేవు. వేతన జీవులు వాస్తవ ఖర్చులకు రుజువులు ఇవ్వకుండా పన్ను కింద వచ్చే ఆదాయం నుంచి మినహాయించుకునే నిర్ణీత మొత్తం ఇది.2. మీడియా నివేదికల ప్రకారం, వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడానికి ప్రభుత్వం పన్ను శ్లాబులను క్రమబద్ధీకరించవచ్చు. పన్నులను తగ్గించవచ్చు. ప్రస్తుతం కొత్త విధానంలో ఆదాయ స్థాయిని బట్టి పన్ను రేట్లు 5-30 శాతం వరకు ఉన్నాయి.3. కేంద్ర బడ్జెట్ 2023 కొత్త వ్యక్తిగత పన్ను విధానంలోని పన్ను శ్లాబుల్లో గణనీయమైన మార్పులను తీసుకువచ్చినట్లు డెలాయిట్ ఇండియా నివేదించింది. బేసిక్ మినహాయింపు పరిమితిని రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచడం, రూ.5 కోట్లకు పైగా ఆదాయం ఉన్నవారికి సర్‌ఛార్జీని 37 శాతం నుంచి 25 శాతానికి తగ్గించడం ఇందులో ఉన్నాయి. కొత్త పన్ను విధానం ఆకర్షణను పెంచేందుకు ఈ సర్దుబాట్లు అమలు చేశారు. అయితే పాత పన్ను విధానంలో పన్ను రేట్లు యథాతథంగా కొనసాగుతాయి.

ట్రంప్‌పై కాల్పులు ముందే ఊహించిన బాబా వంగా..!!

మొదటి పేజి తరువాయి

ఆమె అసలు పేరు వేంజోలియా పాండేవ గస్ట్రోవా.ఈమె అమెరికాలో 9/11 దాడుల గురించి, ఉక్రెయిన్ యుద్ధం గురించి ఆమె ముందుగానే ఊహించి చెప్పారు. ఇలా ఆమె చెప్పినవి చాలా వరకూ జరగడంతో ఆమె జోస్యానికి విలువ పెరిగింది. ట్రంప్ విషయంలో కూడా ఈమె గతంలో జోస్యం చెప్పారు. అదే ఇప్పుడు నిజమైందని చెబుతున్నారు. ఈమె అంధ ఆధ్యాత్మిక వైద్యురాలు. 1996లో మరణించారు. అయితే ట్రంప్ పై 20 ఏళ్ల థామస్ మ్యాథ్యూ క్రూక్స్ అనే కుర్రాడు కాల్పులు జరిపాడు. అయితే ట్రంప్ దగ్గర ఉండే సీక్రెట్ సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అలర్ట్ అవ్వడంతో థామస్ అక్కడిక్కడే మృతి చెందాడు. అయితే థామస్ జరిపిన కాల్పుల్లో ట్రంప్ చెవికి తీవ్ర గాయమైంది. అయితే ట్రంప్ విషయంలో ఇలా జరుగుతుందని వంగా బాబా ముందే చెప్పారని కథనాలు నడుస్తున్నాయి. వంగా బాబా మరణించక ముందు ఆమె భవిష్యత్తుకు సంబంధించిన కొన్ని అంచనాలు వేశారు.రష్యా అధ్యక్షుడు పుతిన్, డొనాల్డ్ ట్రంప్ లకి ముప్పు పొంచి ఉందని ఆమె జోస్యం చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ కి అంతుచిక్కని వ్యాధితో చెవుడు వస్తుందని.. ఆ తర్వాత బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడతారని ఆమె జోస్యం చెప్పారు. అయితే ఈమె చెప్పింది ట్రంప్ విషయంలో జరగలేదు గానీ ఆమె చెప్పిన జోస్యానికి, ట్రంప్ చెవికి గాయం అవ్వడానికి పోలికలు ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈమె చెప్పిన జోస్యాలు చాలా వరకూ నిజం అవ్వడంతో ట్రంప్ జీవితంలో కూడా నిజం అవుతుందని అభిప్రాయపడుతున్నారు. అమెరికా 9/11 దాడులు, రష్యా కుర్స్క్ సబ్ మెరైన్ డిజాస్టర్ వంటివి ఆమె జోస్యానికి బలం చేకూర్చాయి. అయితే 2016 నాటికి ఐరోపా ఉండదని.. 2010, 2014 మధ్య అణుయుద్ధం జరుగుతుందని.. ఇలా ఆమె వేసిన కొన్ని అంచనాలు నిజం కాలేదు. ఇవి కాకుండా ఇంకా ఎన్నో అంచనాలు వేశారు. వాటిలో 5079లో ప్రపంచం అంతమైపోతుంది.

నేను ప్రధాని మోడీ హృదయంలో ఉన్నాను

మొదటి పేజి తరువాయి

తాను ప్రధాని నరేంద్ర మోడీ హృదయంలో ఉన్నానని, ప్రత్యేకంగా ఆయన పక్కన నిల్చుని ఫొటో తీయించుకోవాలని కోరుకోనని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఎక్కడైనా మోడీని కలిస్తే 60 సెకన్ల కంటే ఆయనతో ఎక్కువ సేపు మాట్లాడడని, ఆ స్థాయి వ్యక్తి ఎంతో బిజీగా ఉంటారని, అలాంటి వ్యక్తి సమయం వృథా చేయరాదని భావిస్తానని వెల్లడించారు. తన స్వార్థానికి తాను ఏమీ అడగనని, ఇప్పటివరకు ప్రధాని ఏమీ అడగనని, కానీ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల కోసం అడుగుతానని అన్నారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దని, విశాఖ రైల్వే జోన్ కావాలని, 20 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతానని పవన్ వివరిచంచారు. జనసేన పార్టీలో చాలామంది పదవులు అడుగుతున్నారని, ఒక్క టీటీడీ చైర్మన్ పదవిని 50 మంది అడిగారని వెల్లడించారు. కానీ ఆ పదవి ఒక్కరికే ఇవ్వగలరన్నారు. నా కుటుంబ సభ్యులెవరు టీటీడీ ఛైర్మన్ పదవి అడగలేదు.కానీ నా కుటుంబ సభ్యులు టీటీడీ ఛైర్మన్ పదవి అడిగారని ప్రచారంలో పెట్టారు.. అది కరెక్ట్ కాదని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

మచ్చుమర్రిలో బాలిక హత్య రిజర్వాయర్లోకి తోసేశారు

వంగలపూడి అనిత

మొదటి పేజి తరువాయి

దారుణం అన్నారు. మైకంలో తాత వరుస వ్యక్తి చిన్నారిపై అత్యాచారం చేశాడు, మచ్చుమర్రిలో బాలికను హత్య చేసి రాయి కట్టి మరీ రిజర్వాయర్లోకి తోసేశారని ఆగ్రహించారు.ఈ ఘటనల్లో బాలికల కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు.మద్యం, గంజాయి డ్రగ్స్ మత్తు లో ఈ ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ రెండు అంశాల పై ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. మచ్చుమర్రి ఘటనలో మైనర్లు ఉన్నారన్నారు. ఫోన్లలో అశ్లీల వెబ్ సైట్లు అందుబాటులోకి వస్తుండటమూ ఈ తరహా ఘటనలకు కారణం అవుతోందని తెలపారు. క్రిమినల్ కు పార్టీ, క్యాస్ట్ ఉండదు వారికి శిక్ష పడాల్సిందే అని తేల్చి చెప్పారు హోం మంత్రి వంగలపూడి అనిత.

ఒక్క టీటీడీ ఛైర్మన్ పదవి కోసమే 50 మంది క్యూలో..!!

మొదటి పేజి తరువాయి

వస్తుందని ప్రచారం జరిగిన తరుణంలో.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..క్లారిటీ ఇచ్చారు. నామినేటెడ్ పోస్టుల విషయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..షాకింగ్ కామెంట్స్ చేశారు. కష్టపడిన వారిని మరిచిపోబోమని... హరిప్రసాద్ కు గుర్తింపు లభించినట్టే అందరికీ గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. నామినేటెడ్ పోస్టులు ఉంటాయి.. కానీ ప్రతి ఒక్కరూ ఛైర్మన్ పదవులు ఆశిస్తే కష్టమని... కొందరు టీటీడీ ఛైర్మన్ సహా ఇంకొన్ని ఛైర్మన్ల పదవులు అడగుతున్నారని వెల్లడించారు. ఒక్క టీటీడీ ఛైర్మన్ పదవి కోసమే 50 మంది అడిగారు.. కానీ ఆ పదవి ఒక్కరికే ఇవ్వగలరని పేర్కొన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. అలాగే, ఈ పదవుల కోసం చంద్రబాబుని ఎలా అడగాలో తెలియడం లేదు....మీకిది చేశాం కాబట్టి.. మాకు ఈ పదవి ఇవ్వండి అని అడగలేమని తెలిపారు.అందరికీ న్యాయం చేసేలా నా వంతు ప్రయత్నం చేస్తానని... కానీ ఎవరికైనా పదవి ఇవ్వలేకుంటే పెద్ద మనస్సుతో ఆలోచించండని కోరారు. ప్రధానిని నేనూ కెబినెట్ పదవి అడగగలను.. కానీ నేను అడగలేదన్నారు. పదవుల కోసం మనం పని చేయడం లేదని... ఎవరైనా ఏమైనా పదవి కావాలంటే అడగండి.. కమిటీలో చర్చించి పదవులిచ్చే ప్రయత్నం చేస్తామని ప్రకటించారు. పదవులు అడిగే వాళ్లు.. వాళ్ల అనుభవాలను.. వారి అర్హతలకు దగ్గరగా ఉండే పదవులు అడగండన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో అందరూ ఆలోచన చేయాలని కోరారు.నంద్యాల ఘటనల్లాంటివి జరగ్గకుండా ఉండాలంటే ఏం చేయాలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని... మనోహర్ సివిల్ సప్లైస్ శాఖను సమర్ధవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం కట్టడికి నాదెండ్ల చర్యలు తీసుకుంటున్నారన్నారు. కెబినెట్టులో రేషన్ అక్రమాలు సహా.. రాష్ట్రాభివృద్ధి కోసం కెబినెట్టులో చర్చిస్తామని ప్రకటించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

త్వరలో పార్లమెంట్ సమావేశాలు అయోమయంలో పడ్డ మోడీ ప్రభుత్వం?

మొదటి పేజి తరువాయి



రాజ్యసభలో ప్రస్తుతం 19 ఖాళీలు ఉన్నాయి. దీంతో మొత్తం సభ్యుల సంఖ్య 226 కు చేరింది. మెజారిటీ మార్క్ అంటే 114 రావాల్సిందే. ప్రస్తుతం ఎన్డీఏకు సంఖ్యాబలం దీనికంటే తక్కువగానే ఉంది. దీంతో ఇక ఈ మద్దతు ఎక్కడినుంచి కూడా కూడగట్టుకోగలుగుతుంది అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారిపోయిన అంశం అని చెప్పాలి.గతంలో వివిధ రకాల బిల్లును ప్రవేశపెట్టడం ఏకపక్షంగా ఆమోదించుకోవడం.. చేసిన ఎన్డీఏ కూటమి ఇక ఇప్పుడు మాత్రం ఇబ్బందులు పడే అవకాశం ఉంది అనేది తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఇక వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లులపై ఓటింగ్ అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది అని చెప్పాలి. బిజు జనతాదళ్, బారాసా వంటి తటస్థ పార్టీలు కీలకంగా మారబోతున్నాయి. అయితే బిజు జనతాదళ్ పార్టీకి 9 మంది ఎంపీలు ఉండగా ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో వీరు ప్రతిపక్ష వైపు కూర్చోవడం గమనార్హం. అయితే అన్న డీఎంకే వైకాప మద్దతుతో భాజపానికి అవకాశాలు కాస్త ఎక్కువగానే ఉన్నాయ్.కానీ రాజకీయాల్లో ఎప్పుడూ ఎలాంటి అనూహ్యపరిణామాలు చేసుకుంటాయి అన్నది ఊహకందని విధంగానే ఉంటుంది ఏం జరగబోతుందో చూడాలి.

దోచేశారు..మరో శ్వేతపత్రం

మొదటి పేజి తరువాయి



ఇళ్ల నిర్మాణం పేరుతో దందా చేశారని.. 23 పార్టీ కార్యాలయాల పేరుతో అక్రమాలు చేశారని అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలకు అసైన్డ్ భూములను అప్పగించారని.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూదోపిడీకి కుట్ర పన్నారని చెప్పారు.మాజీ ఎంపీపీ ఎంవీవీ అనేక భూ అక్రమాలకు పాల్పడ్డారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారని అన్నారు. ఒంగోలు భూ కబ్జాలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. 'విశాఖలోని రామానాయుడు స్టూడియో భూములు కొట్టేసేందుకు విఫలయత్నం చేశారు. వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను సైతం కొట్టేశారు. దస్పల్లా భూములను కాజేసి ఇళ్లు కట్టారు. తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను కొట్టేశారు. తిరుపతి జిల్లాలో 22 - ఏ పెట్టి భూ అక్రమాలు చేశారు. పేదవారి అసైన్డ్ భూములు లాక్కున్నారు. చిత్తూరులో 782 ఎకరాలు కాజేసేందుకు యత్నించారు. గ్రామాల్లో ఉండే ఖాళీ భూములను ఆక్రమించి.. నివాసయోగ్యం కాని ఆవ భూములను ఇళ్లకు కేటాయించారు. అక్రమంగా భవనాలు కట్టేసి.. ప్రశ్నించే వారిపై దాడులు చేశారు. వైసీపీ ప్రభుత్వం దాదాపు 13,800 ఎకరాలను ఆ పార్టీ నేతలకు ఇచ్చింది. ఆ పార్టీ నేతలు తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు.' అని చంద్రబాబు మండిపడ్డారు.వైసీపీ హయాంలో భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారని.. భూముల రీసర్వే పేరుతో జగన్ చిత్రం ముద్రించుకున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంతో అహంకారంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారని మండిపడ్డారు. ఆ చట్టం దురుద్దేశాలను ప్రజలు గ్రహించారని అన్నారు. 'రాష్ట్రంలో భవిష్యత్తులో భూకబ్జా చేయాలంటేనే భయపడేలా చేస్తాం. ప్రజలు ఒకసారి భూములు చెక్ చేసుకోవాలి. భూములు, ఆస్తులు కబ్జాకు గురైతే ఫిర్యాదు చేయాలి. గుజరాత్‌లోని ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని ఇక్కడ తీసుకొస్తాం. తాము భూమి యజమానులని కబ్జాదారులే నిరూపించుకోవాలి.' అని సీఎం స్పష్టం చేశారు. అటు, మైనింగ్, క్వారీ లీజుల్లోనూ అక్రమాలకు పాల్పడ్డారని.. నిబంధనలు ఉల్లంఘించి గనులు తవ్వేశారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇసుక తవ్వకాల్లో ప్రైవేట్ ఏజెన్సీలను తెచ్చి.. అక్రమంగా భారీ యంత్రాలు వాడారని చెప్పారు. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో భారీ ఇసుక దందాలు జరిగాయని.. ప్రశ్నించే వారిపై అట్రాసిటీ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు రూ.9,750 కోట్లు కొట్టేశారని మండిపడ్డారు.ఏ ప్రభుత్వంలోనైనా అటవీ, గనులశాఖలను సాధారణంగా ఓ వ్యక్తికి ఇవ్వరని.. కానీ వైసీపీ హయాంలో మాత్రం ఆ రెండు శాఖలను ఒకే వ్యక్తికి అప్పగించారని చంద్రబాబు అన్నారు. తూ.గో జిల్లాలో లేటరైట్ గనులు, ప్రకాశం జిల్లాలో 250 క్వారీలపై దాడులు చేశారని ధ్వజమెత్తారు. ప్రకృతి సంపద, అడవులను దోచేశారని.. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడ్డారని ఆరోపించారు. భీమిలి ఎర్రమట్టి దిబ్బలను పూర్తిగా ధ్వంసం చేశారు. గనుల బాధితులు ముందుకొచ్చి ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పరిరక్షణకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అడవులను దోచుకున్న వారిని శిక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు.

జగన్‌కు టైమొచ్చిందా !

ఎన్డీఏ, ఇండియా కూటమిలోలేని వైసీపీ, అన్నాడీఎంకే పార్టీలు కీలకంగా మారాయి. వైసీపీకి రాజ్యసభలో 11 మంది సభ్యులు ఉన్నారు. అన్నాడీఎంకే పార్టీకి నలుగురు సభ్యులు ఉన్నారు. ఈ రెండు పార్టీలు.. రాజ్యసభలో బిల్లుల ఆమోదంలో కీలకంగా మారనున్నాయి. అయితే ఎన్డీఏ కూటమిలో లేకపోయినా కూడా వైసీపీ, అన్నాడీఎంకే ఆ పార్టీకి దూరమేమీ కాదు. దీంతో బీజేపీకి వచ్చిన ఇబ్బందేమీ లేదని.. ఈ 15 మంది సభ్యుల మద్దతు కూడా ఎన్డీఏ కూటమికి ఉంటుందని విశ్లేకులు అభిప్రాయపడుతున్నారు. అయితే రాజ్యసభలో సంఖ్యాబలం కలిగి ఉండటం వైసీపీకి రాజకీయంగా లాభించవచ్చని అభిప్రాయపడుతున్నారు.మరోవైపు ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. రాజ్యసభలో ఆ పార్టీకి ఉన్న ఆఖరి ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ పదవీకాలం ఈ ఏడాదిలోనే ముగిసింది. దీంతో ఆ పార్టీకి పెద్దల సభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. 2026 నాటికి వైసీపీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన పరిమల్ నత్వాని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ, పిల్లి సుభాష్ చంద్రబోస్ పదవీకాలం పూర్తవుతుంది. అప్పుడు టీడీపీకి ప్రాతినిధ్యం దక్కనుంది.

మాజీ ఏంఎల్ఏ ఎస్వీసీ నాయుడుచే పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు బహుమతులు

శ్రీకాళహస్తి,కోస్తా లీడర్ : సుబ్బమ్మ మోహన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2023-2024 వ సంవత్సరంలో 10/10 జి. పి. ఏ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన

సభ్యులు ఎస్. సి. వి నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యస్. సి. వి నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,సతీమణి శ్రీమతి బొజ్జల రిషితా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి చెప్పినట్లుగా విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉన్నతంగా చదివి, మంచి మార్కులు సంపాదించుకుంటూ ఉన్నత స్థానాలకు చేరుకునే భాధ్యత ప్రతి విద్యార్థిని, విద్యార్థుల మీద ఉన్నదని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు కేవలం చదువొక్కటే నేర్చుకుంటే సరిపోదని, చదువుతో పాటు విద్యా బుద్ధులు కూడా నేర్చుకోవాలని కోరారు. పూర్వకాలంలో ఇప్పటిలాగా స్కూల్ అని బడులను పిలిచేవారు కాదని, అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పించే పాఠశాల అని పిలిచే వారని అన్నారు. అందువల్లన విద్యార్థిని, విద్యార్థులు ఇప్పటి నుండే తల్లీ, తండ్రి, గురువు, దైవం, సమాజం పట్ల గౌరవం పెంచుకోవాలని కోరారు. వీటితో పాటు నాట్యం, నృత్యం, చిత్రాలేఖనం, సంగీతం, సాహిత్యము, వంటి కలలు కూడా నేర్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తల్లితండ్రులను గౌరవించాలని, అప్పుడే ఆ దేవుని అనుగ్రహం లభిస్తుందని అన్నారు. పై కార్యక్రమమునకు ఎం ఎల్ ఏ సతీమణి రిషిత రెడ్డి.బీజెపీ రాష్ట్ర అధ్యక్షుడు కోలఆనంద్ ఉపాధ్యాయులు విద్యార్థులను అధికారులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో జరిగినటువంటి స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

మరోపక్క ఎమ్మెల్యే శిరీష దేవి

కొత్త ప్రభుత్వం మీద నమ్మకం ఉందంటున్న నిర్వాసితులు

కోస్తా లీడర్,అల్లూరి సీతారామరాజు జిల్లా :అయితే గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ అధికారులు ఎందరో స్పందన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది గ్రీవెన్స్ పెట్టినటువంటి సమస్యలు ఏమాత్రం తీరలేదు. అయితే ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక పోలవరం నిర్వాసితులు మరింత ఎక్కువగా గ్రీవెన్స్ కు చేరుకోవడం జరిగింది.గత ప్రభుత్వంలో పోలవరం నిర్వాసితులు నిలువునా మునిగిపోయి ఉన్నారు. అయితే మరి ముఖ్యంగా నిర్వాసితులు పట్ల దయ చూపి వినతి పత్రాలతో సరిపెట్టకుండా న్యాయం జరుగుతుందా లేదా గత ప్రభుత్వంలో జరిగినట్టే నీరుగారిపోతూ ముందుకు సాగుతుందా నిర్వాసితులకు కొన్నిచోట్ల భూములకు భూములు లేవు. మరికొన్నిచోట్ల నివాసాలకు నివాసాలు లేవు మరికొన్నిచోట్ల స్కూల్లకు స్కూళ్లు లేవు మరికొన్నిచోట్ల తాగడానికి మంచి నీళ్లు లేవు మరికొన్ని చోట్ల భూములకు నష్టపరిహారం లేదు మరికొన్నిచోట్ల 18 సంవత్సరాల నిండిన యువతీ పూర్తి ప్యాకేజీ లేదు ఇవన్నీ పోలవరం జరుగుతాయని స్పందన కార్యక్రమంలో వినతి పత్రాలు ప్రభుత్వ అధికారులకు అంద చేయడం జరిగింది.వినతి పత్రాలు తీసుకున్న ప్రభుత్వ అధికారులు నిజంగానే పోలవరం నిర్వాసితుల పట్ల న్యాయం జరిగేటట్టుగా చూస్తారా లేదా గాలికి వదిలేస్తారా మరి కొంతకాలం వేచి చూడాలి. నిర్వాసితులు చెప్పులు అరిగేలా ప్రభుత్వ అధికారులు చుట్టూ తిరుగుతూనే ఉంటారా నిజం తెలియాలంటే మరి కొంతకాలం వేచి చూడాల్సిందే..

పోచమ్మ గండి పర్యాటకులకు జాలర్లను హెచ్చరించిన సీఐ వెంకటేశ్వరరావు

కోస్తా లీడర్,అల్లూరి సీతారామరాజు జిల్లా :దేవీపట్నం మండలం పోచమ్మ గండి పరిసర ప్రాంతాల్లో చేపలు పట్టే వారికి పడవలు నడిపే వారికి గోదావరి చూడ్డానికి వచ్చినటువంటి పర్యాటకులను గోదావరిలోకి దిగడం గాని ప్రయాణించడం గానీ చేపలు పట్టే వారిని చేపలు పట్టడం గానీ దుస్సహచార్యులు చేయవద్దని హెచ్చరించినటువంటి రంపచోడవరం సీఐ వాసా వెంకటేశ్వర్ రావు అల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోచమ్మ గండిని పర్యటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవీపట్నం పోలీస్ స్టేషన్ బృందం సహకరించడం జరిగింది.

సుప్రీంకోర్టులో కేసీఆర్ పిటిషన్‌పై విచారణ వాయిదా



హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించిన విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలంటూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌ను నేడు విచారిస్తామని సీజేఐ డీవై చంద్రచూడ్ తెలిపారు. సీనియర్ న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో మొదట కేసీఆర్ తరఫు న్యాయవాది మోహిత్ రావు పాస్ ఓవర్ కోరారు. కోర్టు పనివేళలు ముగిసిన సమయానికి కేసు విచారణకు రావడంతో రేపు ఉదయానికి వాయిదా వేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాలపై కమిషన్ వేసింది. విచారణ రావాలంటూ కమిషన్... కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన న్యాయపోరాటం ప్రారంభించారు. తనకు నోటీసులు ఇవ్వడం, విచారణకు పిలవడంపై ఆయన కోర్టుకెక్కారు. చత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాల్లో అక్రమాలపై విచారణ కోసం తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ పక్షపాతంగా వ్యవహరిస్తోందంటూ కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కోర్టుకు వెళ్లారు.

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించిన జగ్గంపేట కల్లు గీత కార్మిక సంఘం

కాకినాడ జిల్లా ,జగ్గంపేట , **జూలై 17 జనం రిపోర్టర్ :** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు వద్ద జగ్గంపేట కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు పాలిక చిన్న కృష్ణ, టిడిపి బీసీ నేత రీసు రమణ బాబు ఆధ్వర్యంలో 200 మంది శెట్టి కల్లు గీత కార్మికులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆదరణ పథకం ద్వారా గీత కార్మికులకు అనేక పనిముట్లు అందజేసే వారిని టిడిపి ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. శెట్టిబలిజిపేటలో కళ్యాణ మండపం రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేసి మీ సహకారంతో అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, వేములకొండ జోగారావు, గీత కార్మిక సంఘం సభ్యులు పితాని మహాలక్ష్మి, కుప్పు అర్జున్, నెల్లి సోమరాజు, పాలిక అప్పారావు, కక్కల అప్పారావు, గొర్రెల వెంకటరమణ, పాలిక చిన్న రవణ, పాలిక వీరబాబు, పా లిక లక్ష్మణ్, నెల్లి రమణ తదితర శెట్టిబలిజి నాయకులు పాల్గొన్నారు.

దేవి ఫిషర్ సి ఫుడ్ ఫ్యాక్టరీ వద్ద ప్రమాదానికి గురైన చిరు వ్యాపారి.

కాకినాడ జిల్లా ,జగ్గంపేట **జూలై 17 జనం రిపోర్టర్ :** జగ్గంపేట దేవి ఫిషర్ సీ ఫుడ్ ఫ్యాక్టరీ వద్ద రోడ్డుకు అడ్డంగా గుట్టలు గుట్టలుగా కంకర వెయ్యడంతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు. ప్రమాదాలు జరుగుతూ ఉన్నప్పటికీ చర్యలు తీసుకొని అధికారులు. సోమవారం సాయంత్రం జగంపేట సంత ముగించుకుని పెద్దాపురం పట్టణానికి చెందిన ఒక చిరు వ్యాపారి దేవి ఫిషర్ సీ ఫుడ్ ఫ్యాక్టరీ వద్ద ప్రమాదానికి గురైనాడు. గాయాలతో ఉన్న వ్యక్తికి పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స .చికిత్స అనంతరం అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు.

రెవెన్యూ డివిజన్ ఇంప్లిమెంటేషన్ బస్ డిపో పునర్నిర్మాణం కాకుంటే ఆగస్టు 13 మంత్రి ఇంటి ముందు నిరాహారదీక్ష చేస్తా ...?

మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజు నేత

ఏటూర్ నాగారం **జూలై 17 జనం రిపోర్టర్ :** ఏటూరునాగారం మండలకేంద్రం లో భారతీయజనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖమంత్రి మరియు మహిళా శిశు సంక్షమాశాఖమంత్రి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి పట్టించు కోకుండా మైదానప్రాంత అభివృద్ధికె ప్రాధాన్యత ఇస్తూ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి అడ్డుకోవడమే లక్ష్యాంగా మంత్రి వ్యవరిస్తున్నాదాని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ జాడి రామరాజునేత అన్నారు రైతుల భూసమస్యల పరిస్కారం పంట నష్టపోయిన రైతులకోసం ములుగు జిల్లా కేంద్రానికి ఏజెన్సీప్రాంత రైతులు రావాలంటే 135 కిలో మీటర్ల దూరం లో ములుగు రెవిన్యూ డివిజన్ ఉండడం వలన ఏజెన్సీ ప్రాంత రైతులు రహనాసౌకర్యాలు ఆర్థిక పరిస్థుల వలన రైతులు రెవిన్యూ డివిజన్ అందుబాటులోలేక రహనాసౌకర్యం లేకపోవడం వలన రైతులకుభూసమస్యలు కొన్ని సంత్సరాల నుండి పెండింగ్ లో ఉండడం వలన నాడు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ సాధించితే స్థానిక ఎమ్మెల్యే పంచాయితరాజ్ శాఖమంత్రి ఏజెన్సీప్రాంతాల రైతులు అభివృద్ధి అవుతే మైదానప్రాంత అభివృద్ధికి నిధుల కొరత ఉంటదనే ఉద్దేశ్యం తో ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఇంప్లీమెంటేషన్ బస్ డిపో పునర్నిర్మానాన్ని అడ్డుకుంటున్నాదాని అన్నారు ఇప్పటికైనా అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఏటూరు నాగారం రెవిన్యూ డివిజన్ ఇంప్లిమెంటేషన్ ఏటూరు నాగారం బస్ డిపో పునర్ నిర్మాణం చేయకుంటే ఆగస్ట్ 13 వ తారీకు రోజున ఎమ్మెల్యే హౌస్ ఆఫీస్ ముందు భారతీయ జనతా పార్టీ అధ్వారంలో ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని కేసులు పెట్టినప్పటి కూడా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా బస్ డిపో మరియు రెవెన్యూ డివిజన్ ఇంప్లిమెంటేషన్ కోసం నిరాహార దీక్ష చేస్తానని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు అదే విధంగా స్థానిక ఎన్నికలలో లబ్ది పొందాలని ఆలోచన చేసి కేబినెట్ సబ్ కమిటీ లోనిర్ణయం చేసినట్టు నమ్మించే ప్రయత్నంచేస్తే ఆదివాసీ దళిత బహుజన ప్రజల పక్షాన ఉద్యమాన్నిఉధృతం చేస్తాని డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు

కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలిసిన జగ్గంపేట సిఐ..



కాకినాడ జిల్లా, జగ్గంపేట ,**జూలై 17 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా నూతన ఎస్పీగా విక్రాంత్ పాటిల్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను జగ్గంపేట సీఐ ఎస్ లక్ష్మణరావు మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడలోని ఎస్పీ కార్యాలయం కి వెళ్లిన సిఐ లక్ష్మణరావు ఎస్పీకి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట సర్కిల్ పరిధిలోని పలు అంశాలను ఎస్పీ తో చర్చించారు.

వెలకపాడు గ్రామంలో టిడిపి కార్యకర్తలను పరామర్శించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు

టీ .నర్సాపురం **జూలై 17 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం వెలగపాడు గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు అనారోగ్యానికి గురయ్యారు వాళ్లను రాష్ట్ర కార్యదర్శి సేలం వెంకటేశ్వరరావు పరామర్శించారు అన్ని విధాల పార్టీ ఆదుకుంటుందని హామీ ఇచ్చారు

ఎకష్టం వచ్చినా మేమంతా అండగా ఉంటామని ఆయన అన్నారు మండలం లో వెలగపాడు గ్రామంలో గూట్ల యేసుపాదం బొడ్డు సింహాచలం గుట్ల మాణిక్యం వారి యొక్క ఆరోగ్యం క్షీణించడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి అయినటువంటి శ్రీ శీలం వెంకటేశ్వరరావు వెళ్లి పరామర్శించి యోగ క్షేమలు అడిగి తెలుసుకోవడం జరిగింది తెలుగుదేశం పార్టీ అన్ని విధాల కార్యకర్తలు అందర్నీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన అన్నారు కార్యక్రమంలో జుజ్జుల బుచ్చిబాబు బిసి సీనియర్ నాయకులు సిర్ర నాగేశ్వరావు, బీసీ సీనియర్ నాయకులు గుడుదల సూరిబాబు సీనియర్ నాయకులు మగసాల కృపావరం, మొగసాల ప్రభాకర్ రావు, బొడ్డు నాగరాజు,

కృష్ణాపురంలో గ్రామ అడవుల్లో బంజారా బజరంగ బేరి ఆధ్వర్యంలో వేప నేరేడు సీతాఫలం జీడిమామిడి విత్తనాలు చల్లడం జరిగింది

టి నరసాపురం**జూలై 17 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో గ్రామ అడవుల్లో బంజారా బజరంగీ భేరి కమిటీ ఆధ్వర్యంలో వేప, నేరేడు, జీడి, మామిడి, పనస, కుంకుడు, సీతాఫలం మొదలగు విత్తనాలు చల్లడం జరిగింది. జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ సీతలా భవాని అడవులను రక్షించి పశువులను, మానవులను కాపాడే బంజారాల వన దేవత అని అన్నారు. అడవులు జీవ వైవిధ్య నిలయాలు మాత్రమే కాకుండా మానవ అవసరాలను తీరుస్తూ, పర్యావరణాన్ని కాపాడే రక్షకులు అని అన్నారు. గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ ఒకప్పుడు దట్టమైన అటవీప్రాంతంగా విరాజిల్లిన టి.నర్సాపురం మండలంలో ప్రస్తుతం అడవులు వేగంగా అంతరించి పోతున్నాయని వీటిని కాపాడుకోడానికి లక్ష విత్తనాలు చల్లే కార్యక్రమం పెట్టుకుని వేప, జీడి, మావిడి,పనస, కుంకుడు,నేరేడు, సీతాఫలం లాంటి విత్తనాలు కృష్ణాపురం అడవుల్లో చల్లామని అన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు జరభల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అడవులు అంతరించిపోతే మానవాళి మనుగడకే ప్రమాదమని అన్నారు. అందుకని అడవులను కాపాడుకోవాల్సిన అసవరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా బిగనాథం, ధరావత్ రవి, బంగారయ్య, హసావత్ రవీంద్ర, భూక్యా రాములు, శ్రీనివాస్, భూక్యా చంటి , సురేష్, బద్దుబాబు, జరభల బాలకృష్ణ మొదలగువారు పాలుగొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులు తో ప్రకృతి వ్యవసాయం. ఏ.పి.ఎం .కూర్మారావు

ఆమదాలవలస.**జూలై 17 జనం రిపోర్టర్ :** రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో కొంతమంది ఔత్సాహిక మహిళా రైతులు తమ పొలం లో పచ్చిరొట్ట ఎరువులు తో ప్రకృతి వ్యవసాయానికి నాంది పలుకుతున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. బుధవారం స్థానిక వెదుర్ల వలస పంచాయతీలో గల ప్రై మూన్ డ్రై సీజన్ తొలకరి వర్షాలకు సాగు చేస్తున్న పచ్చిరొట్ట ఎరువుల ను పరిశీలిస్తూ రైతులతో మాట్లాడారు. ఈ మొక్కలను భూమిలో కలిపి దమ్ము చేయడం ద్వారా ఈ పచ్చి రొట్ట కుళ్ళి భూమిని సారవంతం చేస్తూ రసాయన ఎరువులు వాడకుండా భూమిని సారవంతంగా ఉంచి రైతుకు లాభదాయకమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్. పి.ఓ. సీసీ రామప్పడు తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఉప్పలపాడు రామ మందిరంలో లక్ష్మీ శ్రీనివాస సంఘ భజన కార్యక్రమం.

కాకినాడ జిల్లా, గండేపల్లి, **జూలై 17 జనం రిపోర్టర్ :** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామ రామాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఏకాహం కార్యక్రమం ప్రారంభించారు. ఈరోజు ఉదయం 6 గంటల నుంచి రేపు ఉదయం ఆరు గంటల వరకు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ భజన కార్యక్రమంలో తాళ్లూరు నివాసులు లక్ష్మీ శ్రీనివాస భజన సంఘం వారు అద్భుతంగా పాటలను పాడి భజన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటిపూడి రామ చంద్రరావు సూర్య కుమారి దంపతులు, ముత్యాల శ్రీదేవి , ఒబిన్ని దుర్గ,ఆలపాటి దేవి ,అనంతలక్ష్మి, శేషమ్మ, రాణి వరమ్మ, తదితర భజన సమాజాలు భక్తులు విశేషంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓసిపి 3 కృషి భవన్ లో సమ్మె చేస్తున్న డ్రైవర్లు...

సమ్మెకు మద్దతు తెలిపిన ఈసంపల్లి రాజేందర్...

రామగుండం **జూలై 17 జనం రిపోర్టర్ :**రామగుండం రెండో డివిజన్ ఓసిపి 3 కృషి భవన్ లో సమ్మె చేస్తున్న డ్రైవర్లను ఉద్దేశించి వారికి మద్దతుగా, గేట్ మీటింగ్ జరిగింది. డ్రైవర్స్ సమ్మెకు మద్దతుగా, భారత కార్మిక సంఘాల సమాఖ్య పెద్దపెల్లి జిల్లా కమిటీ అధ్యక్షులు ఈసంపల్లి రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ. డ్రైవర్స్ కు కనీస వేతనాలు సింగరేణి యాజమాన్యం గాని, కాంట్రాక్టర్ కానీ అమలు చేయడం లేదు. కావున కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరిగింది. డ్రైవర్స్ కు సీఎంపిఎఫ్ కటింగ్ చేస్తున్నారు కానీ సీఎం పిఎఫ్ నంబర్లు అలర్ట్ చేయలేదు. ఇప్పటివరకు సీఎం పిఎఫ్ ఖాతాలో యాజమాన్యం, సింగరేణి యాజమాన్యం వారి ఖాతాలో వేయలేదు. యాజమాన్యం వద్ద డబ్బులు ఉంచుకొని కార్మికులను మోసం చేస్తున్నారు. కాబట్టి కార్మికులు ఈ సమస్యల పైన సమ్మె చేస్తున్నారు యాజమాన్యం ఇప్పటికైనా కార్మికుల సీఎం పిఎఫ్ డబ్బులను వెంటనే వారి ఖాతాలో వెయ్యాలి, అలాగే వేతనాలు పెంచాలి అలవెన్సు కట్టివ్వాలి పండుగ సెలవులు, లీవులు అమలు చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో మేము కూడా వారితో పాటుగా సమ్మెలో దిగుతామని, సమ్మె చేస్తామని, అలాగే కోల్ ఇండియాలో అగ్రిమెంట్ అయిన హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ కూడా అమలు కావడం లేదు. ఈ యొక్క డ్రైవర్లకు కోల్ ఇండియా వేతనాలు కానీ ,రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేసి 22 నంబర్ జీవోను, కోల్ ఇండియా అగ్రిమెంటును సింగరేణి యాజమాన్యము పెడ చెవిన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం కూడా 22 జీవోను విడుదల చేయక కార్మికులు అతి తక్కువ వేతనాలతో డ్రైవర్లు , కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. ఈ యొక్క కార్మికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు, ఉద్యమ్మాల్లోకి రావాలని సమ్మె పోరాటాల్లో పాల్గొనాలని, ఈ సందర్భంగా తెలియజేస్తూ, భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం యొక్క జీవోలను , కోల్ ఇండియా వేతనాలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత.

పొన్నూరు **జూలై 17 జనం రిపోర్టర్ :**గుంటూరు జిల్లా పొన్నూరు రూరల్ ఎస్ఐ భార్గవ్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున జిబిసి రోడ్డు బ్రాహ్మణ కోడూరు దగ్గర అనుమా నాస్పదంగా వెళుతున్న లారీని తనిఖీచేయగా 99 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. లారీలో ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొనిలారీని పోలీస్ స్టేషన్ తరలించారు. లారీ కొల్లూరు నుండి గుంటూరు వెళుతున్నట్లు ఎస్సై భార్గవ్ మీడియాకు తెలిపారు.కేసు నమోదు చేశామన్నారు.

బోసురాజుపల్లి గిరిజన సంక్షేమపాఠశాలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మిత నిర్వహించారు

బుట్టాయిగూడెం **జూలై 17 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం బోసు రాజుపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిత తనిఖీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ను మధ్యాహ్నం భోజన సమయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మిక తనిఖీ చేశారు... ఎమ్మెల్యే

క్లాస్ రూమ్లు, వంటశాలను పరిశీలించి, భోజనం మెనూ ప్రకారం పెట్టాలని, ఏవైనా అవకతవకలు వచ్చిన జాగ్రత్తగా గా పని చేయాలనీ సూచించారు... స్కూల్ మరియు కాలేజీ లో ఉన్న పలుసమస్యలపై తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.. సెక్యూరిటీ కావలిసిన షెల్టర్ ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జిల్లా కార్యదర్శి కరాటం సాయి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సమాజ సేవే అమ్మ స్వచ్ఛంద సంస్థ లక్ష్యం

నరసాపురం **జూలై 17 జనం రిపోర్టర్ :** సమాజానికి సేవ చేసేందుకు" అమ్మ ' స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేశామని సుమారు 25 మంది సభ్యులతో ఈ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందని సంస్థ ప్రతినిధి సురేష్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలోని మంగళవారం ఆంధ్ర బ్లైండ్ హై స్కూల్ నందు నర్సాపురం మండలం లక్ష్మనేశ్వరం గ్రామానికి చెందిన జగదీష్ పుట్టినరోజు వేడుక సందర్భంగా సంస్థ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రస్తుత సమాజంలో సమాజానికి త మవంతు సహకారం అందించాలని ఉద్దేశంతో నేను సైతం అమ్మ స్వచ్ఛంద సేవా సమితి పనిచేస్తుందని ఇప్పటివరకు అనేక కార్యక్రమాలు సంస్థ ద్వారా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. అనేకమంది శుభ కార్యక్రమాలు ఫంక్షన్ల లో మిగిలిపోయిన ఆహార పదార్థాలను నిరాశ్రయులైన అనేకమందికి చేరవేస్తూ వారి ఆకలి తీరుస్తున్నామని సంస్థ సభ్యులు తెలిపారు. దాతలు సహకారం అందిస్తే ఈ సంస్థ పూటకూటికోసం కోసం ఇబ్బంది పడుతున్న నిరాశ్రయులకు ఆహారాన్ని అందజేస్తామన్నారు.

పేకాట స్థావరం పై దాడి పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు...

రామగుండం **జూలై 17 జనం రిపోర్టర్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి ఇంద్రనగర్ లోని ఒక ఇంట్లో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ లు రవి ప్రసాద్, రాజేష్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఏలీయా, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 04 గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన వారి వద్ద నుండి రూ.24,670 నగదు, 04 మొబైల్స్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

పట్టుపడిన వారి వివరాలు..

మాచర్ల రాజేష్ ఇంద్రనగర్. రామగుండం ,.పోముల కృష్ణ మార్కెండేయ కాలనీ, గోదావరిఖని,3.కాంపెల్లి నందు ఆదివారంపేట, రామగిరి మండలం,4.వొదనపల్లి రాంమోహన్ రావు గౌతమీ నగర్, ఏస్టీపీసీ.

బదిలీపై వెళుతున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం...

రామగుండం **జూలై 17 జనం రిపోర్టర్ :**రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో గత ఆరు సంవత్సరములుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రామగుండంలో పనిచేసి,ఎలాంటి చిన్న రిమార్కులు లేకుండా పై అధికారుల మన్ననలు పొంది, ఐదుగురు పోలీస్ సిబ్బందిని,బుదవారం రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో వారిని శాలువాతో సత్కరించి, వారి యొక్క సేవలను కొనియాడనైనది.ట్రాన్స్ఫర్ అయి బదిలీపై వెళ్తున్న సిబ్బంది వివరములు 1. రాజేశం హెడ్ కానిస్టేబుల్ పెద్దపల్లి ట్రాఫిక్ కు బదిలీ, 2. రాజమౌళి కానిస్టేబుల్ సిసిఎస్ పెద్దపల్లికి 3. లక్ష్మణ్ కానిస్టేబుల్ గోదావరిఖని వన్ టౌన్ కు, 4. సంపత్ కుమార్ పీ, సీ టాస్క్ ఫోర్స్ పెద్దపల్లికి ,5. అశోక్ కానిస్టేబుల్ ఎన్ టి పి సి కి, బదిలీ కావడం జరిగింది.

నిరసన తెలిపిన వివేకానంద ప్రెస్ క్లబ్ సభ్యులు

వి.ఆర్. పురం, **జూలై 17 జనం రిపోర్టర్ :** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టు సోదరుల పట్ల అవమానకర రీతిలో విమర్శలు చేసిన మాజీ రాజ్య సభ సభ్యులు విజయసాయి రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు ను తీవ్రంగా ఖండించారు. వి.ఆర్.పురం మండల విలేఖరుల సమావేశం బుధవారం మండల కేంద్రము లోని కేవి.ఆర్.కళాశాలలో జరిగిన పాత్రికేయుల సమావేశం ను ఉదేశించి సభ్యులు మాట్లాడుతూ గౌరవప్రదమైన వృత్తిలో కొనసాగుతున్న ఒక పత్రికేయుని అవమానించడం మొత్తం పాత్రికేయ వృత్తి ని ఆగౌరపర్చడం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ సభ్యులు మస్కపల్లి సత్తిబాబు, దాన్నాన రామారావు, కప్పల కృపారావు,నాగేంద్ర బాబు, గోలి వికాస్, నరేష్, బండి మహేష్, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

కాట్రావులపల్లి లో పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభం కార్యక్రమం. ముఖ్యఅతిథిగా డిఎస్పి లతా కుమారి .

కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 17 జనం రిపోర్టర్ : కాట్రావులపల్లి గ్రామంలో పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి లతా కుమారి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఏస్ ఐ. లక్ష్మణరావు,సీఐ ,డీఎస్పీ లత కుమారి గ్రామ సమస్యల గురించి అడగడ గ్రామ పెద్దలు గ్రామస్తులు మాట్లాడి వారి ఇబ్బందులు గురించి తెలియజేయడం జరిగింది. ట్రాఫిక్ ఇబ్బందులు, హైస్కూల్ దగ్గర ఆడపిల్ల లను కుర్ర కారు టీజింగ్ చేస్తున్నారని చెప్పారు వెంటనే పోలీస్ సిబ్బంది వాటిని పరిగణనలోకి తీసుకున్నారు .డీఎస్పీ లతా కుమారి , సీఐ లక్ష్మణరావు మాట్లాడుతూ మి గ్రామం లో ఈ పోలీస్ అవుట్ పోస్ట్ తాత్కాలికంగా వుండాలని కోరుకుంటు మి సమస్యలను ఇకపై ఇక్కడే పరిష్కరించుకోవలని చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దు అన్నారు .

బాధితురాలి కుటుంబానికి న్యాయం చేస్తాం. ఎమ్మెల్యే దూళిపాళ్ల

పొన్నూరు జూలై 17 జనం రిపోర్టర్ : అడబిడ్డల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామంలో ఈనెల 15వ తేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన 7వ తరగతి విద్యార్థిని శైలజ కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. శైలజ మృతికి కారకుడైన నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపునుంచి అన్నిరకాలుగా అండగా ఉంటామని.. ఆర్థిక సాయంతో పాటు ఇంటి స్థలం మంజరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర హోం శాఖ మంత్రితో మాట్లాడటం జరిగిందని పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేసి నిందితుడ్ని అరెస్ట్ చేస్తారని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. స్కూలుకు వెళ్లి చదువుకోవాల్సిన బాలిక ఇలాంటి పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని.. ఇలాంటి ఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరముందని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. ఇటీవల కాలంలో ఆడబిడ్డలపై చోటుచేసుకుంటున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఇందుకోసం ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. అలాగే భవిష్యత్తులో అడబిడ్డలపై ఇటువంటి దాడులు జరగకుండా నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

తెదేపా సీనియర్ నాయకుడు జాలాది మృతి.

పొన్నూరు జూలై 17 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాలాది రాజేంద్ర ప్రసాద్ బుధవారం ఉదయం మరణించినారు. విషయం తెలుసుకున్న పొనురు శాసన సభ్యులు , సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ జాలాది రాజేంద్ర ప్రసాద్ పార్థిదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు .వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా మారిన అతిపెద్ద వృక్షం - తక్షణమే తొలగించండి

వి ఆర్ పురంజూలై 17 జనం రిపోర్టర్ : మండల పరిధిలోని వి.ఆర్. పురం రేఖపల్లి ప్రధాన రహదారి మార్గం మధ్యలో ముత్యాలమ్మ గుడి ఎదురుగా ఒక ఎండిపోయిన భారీ వృక్షం రోడ్డు పక్కనే ఉంది ప్రస్తుతం వర్షాలు పడుతున్న తరుణంలో ఆ వృక్షం నేలకొరి ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా ఆ చెట్టును తొలగించాలని గ్రామస్తులు అంటున్నారు సంబంధిత శాఖ అధికారులు మోక్షాన్ని తొలగించి పాదాచారులకు వాహనదారులకు రాబోయే ప్రమాదం నుండి కాపాడాలని గ్రామస్తులు వాహనదారులు వేడుకుంటున్నారు సంబంధిత అధికారులు తక్షణమే

బొర్రంపాలెం లో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ గంగారమ్మ నూకాలమ్మ మహాలక్ష్మిమ్మ పోతురాజు, బొమ్మగాని బాలకృష్ణ ఆధ్వర్యంలో తొలి ఏకాదశి నాడు గుడి దగ్గర ఘనంగా పూజలు జరిపారు

టి .నర్సాపురంజూలై 17 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగానమ్మ నూకాలమ్మ మహా లక్ష్మమ్మ, పోతురాజు ఆలయం దగ్గర మొదటి ఏకాదశి కారణంగా భక్తులతో కిటకిటలాడింది అలాగే ఉదయం నుండి ఆలయంలో భక్తులు పూజలు చేస్తూ నైవేద్యాలు మేళతాళాలతో భక్తులతో సందడి నెలకొంది గత 14 సంవత్సరాలుగా ఈ ఏకాదశి నాడు ప్రతి ఏటా కూడా అన్న సంతర్పణ కార్యక్రమాలు మేళ తాళాలతో అమ్మవారికి నైవేద్యాలు పెడుతూ ఉంటారు వేలాదిమంది భక్తులతో సాంప్రదాయ నృత్యాలతో ఆలయం దగ్గర పూజా కార్యక్రమాలు హోమాలు నిర్వహిస్తూ ఉంటారు శ్రీశ్రీశ్రీ గంగానమ్మ నూకాలమ్మ మహాలక్ష్మి అమ్మ పోతురాజు ఈ ఆలయం ఎన్నో సంవత్సరాల నుండి కోర్కెలు నెరవేర్చే తల్లిగా ప్రసిద్ధి చెందిన ఆలయంగా చెప్పుకుంటూ ఉంటారు గ్రామంలోని గ్రామ దేవతగా పిలవబడే పోలేరమ్మ నూకాలమ్మ మహా లక్ష్మమ్మ పోతురాజు విగ్రహాలతో ట్రాక్టర్ పై గ్రామం మొత్తం ఊరేగించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తూ ఉంటారు భక్తులతో సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో అలయకర్త మల్లీ బాబు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

బొగ్గు లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలి...

-కోల్ బెల్టు ఎమ్మెల్యేలు శాసనసభలో లోడింగ్ అన్లోడింగ్ కార్మికులపై చర్చించి కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలి...

-షేక్ యాకుబ్ షావలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...

రామగుండం జూలై 17 జనం రిపోర్టర్ : గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ మైన్ గ్యాస్ గోడం సింగరేణి బొగ్గు లారీ లోడింగ్, అన్లోడింగ్ కార్మికుల రాష్ట్ర కమిటీ సమావేశం మధు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో రామగుండం భూపాలపల్లి రామకృష్ణాపురం మణుగూరు ఇల్లందు డివిజన్ సభ్యులు హాజరయ్యారు. రెండు రోజులపాటు సమావేశాలు జరిగాయని ఈ లోడింగ్, అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ. గోలేటి నుంచి మణుగూరు వరకు 11 డివిజన్లో 1755 మంది కార్మికులు సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి అయిన నాటి నుండి నేటి వరకు తమ రెక్కలు ముక్కలు చేసుకుని, బొగ్గు డిస్పాచ్ లో కాల్

బయ్యర్లు కాంట్రాక్టర్లకి, ఆసింగరేణి కి సహకారం ఓఅందిస్తూ 24 గంటలు ఓడంపు యార్డులలో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ, చలికి వణుకుతూ డిస్పాచ్ స్పీడ్ గా అటు డంపింగ్ టిప్పర్లు ,ఇటు బాడీ బండ్లు ఏ క్షణంలో ఏ ఆక్సిడెంట్ జరగకుండా అరిచేతిలో ప్రాణాలు పని ప్రదేశాలలో బొగ్గు పిల్లలు దెబ్బలు తగిలిన సింగరేణి ఈనాటికి గింత హాస్పిటల్కు చిట్టి ముక్క రాయకపోవడం ఈ కార్మికుల శ్రమను గుర్తించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. సింగరేణిలో ఆనాడు ప్రారంభంలో బంకర్లు, ఫ్రీ వేబిన్,లు లేవని తట్టలలోబొగ్గు నెత్తిన పెట్టుకొని లారీలు లోడు చేసేవారని గుర్తుచేశారు. సింగరేణి మైనింగ్ పరిధిలో సీఎస్పీలు ఓపెన్ కాస్ట్ లలో 56 బొగ్గు కాటాలు ఉన్నాయన్నారు. వే బ్రిడ్జిలు క్లీన్ చేస్తూ, నెల కొకసారి కాటాలు ఎక్కువ తక్కువలు వస్తే ట్రాన్స్పోర్టర్లు బయ్యర్లు కంప్లైంట్ చేస్తే వేబ్రిడ్జ్ ఇంజనీరు, వచ్చి ఎక్కువ తక్కువలు వచ్చే చోట బాట్లు మార్చి ,మార్చి వేసి ప్లస్ మైనస్ రాకుండా తూకం సరిగా వచ్చే విధంగా బాట్లు మోసే దాంట్లో ఈ కార్మికులే రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేసేవారని అన్నారు. సింగరేణిలో అధికారులు ఈ కార్మికుల పట్ల చూసి చూడనట్టుగా వ్యవహరించడం వల్లనే గత నాలుగు దశాబ్దాలుగా అన్యాయానికి గురయ్యారని గుర్తు చేశారు. 1990లో అప్పటి మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి హయాంలో అప్పటి ఎమ్మెల్యేలు యూనియన్ల ఒత్తిడి వల్ల బొగ్గు డిస్పాచ్ ,సింగరేణి కీలకమైన విభాగం బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నా విభాగాలలో పర్మనెంట్ చేయకుండా, సేవారంగంలో పనిచేస్తున్న గుడ్డు రొట్టె సఫాయి ఎడ్ల బండ్ల కార్మికులు, టింబర్ యాడ్ కార్మికులను అదే పనులలో రెగ్యులర్ చేశారని గుర్తు చేశారు. బొగ్గులోడింగ్ కార్మికులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. ఈ మధ్య వచ్చిన కాంట్రాక్టు కార్మికులకు యూనియన్ల పోరాటంతో కొంతమేరకు హక్కులు వచ్చాయని తెలియజేశారు. 2014 లో అప్పటి తెలంగాణ రాష్ట్రం శాసనసభలో ఎమ్మెల్యే కిషన్ రెడ్డి శాసనసభలో చర్చ పెట్టిన కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం లోని కోల్బెల్టు ఎమ్మెల్యేలు, గత నాలుగు దశాబ్దాలుగా అన్యాయానికి గురైన బొగ్గు లారీ లోడింగ్, అన్లోడింగ్ కార్మికులను, కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి వారికి ఇస్తున్న వేతనాలు సౌకర్యాలు అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి, ఉపా ముఖ్యమంత్రి ని శాసనసభలో ఒప్పించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో భూపాలపల్లి డివిజన్ అధ్యక్షులు బౌద్ధ విజయ్, పోలవేణి రమేష్, మణుగూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల రాజబాబు రాంబాబు, ఇల్లందు డివిజన్, యాకుబ్ షావలి దుర్గారావు, రామకృష్ణాపూర్ నాయకులు సమ్మయ్య, రామగుండం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మధు, తిరుపతి యాదవ్ ,లోడింగ్ అన్లోడింగ్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు దప్పు మల్లేష్ పాల్గొన్నారు.

సిగ్గు సిగ్గు ఇవేం మీడియాలు ఇవేం డిబేట్లు

-జర్నలిజాన్ని బ్రష్టుపట్టిస్తున్న బద్మాష్‌గాళ్ళు...

-పెద్ద మీడియాలని చెప్పుకుంటూ చిల్లర ప్రసారాలు,

-నీతినియమాలు లేకుండా చర్చలు...

-లైవ్‌లు గతితప్పిన మీడియాల్ని కలంతో కడిగేయాల్సిందే...

రామగుండం జూలై 17 జనం రిపోర్టర్ : మీడియాలది ప్రజాస్వామ్యానికి కావలి పాత్ర. ప్రజలకి, ప్రభుత్వాలకి మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి.అందుకే మీడియాని" ఫోర్త్ ఎస్టేట్‌గా" పిలుస్తారు.అంతటి మహోన్నతమైన మీడియా నేడు కొందరు మూలంగా గతితప్పింది.కొన్ని అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న వాటికి చీకటి..వెలుగు, మంచి..చెడులకు తేడా తెలియకుండా పోయింది.కనీస జర్నలిజం విలువలను పాటించకుండా తమ ఇష్టారీతిన వ్యవహరిస్తూ, ఉన్మాదంగా ప్రవర్తించడంపై సభ్యసమాజం ఛీకొట్టే పరిస్థితి దాపురించింది. తాము రాసిందే నిజం..తాము చూపిందే రాజ్యాంగం అనే తరహాలో కొన్ని మీడియాలు తమకు అనుకూల పార్టీలకు తొత్తులుగా మారాయి.అసలు ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే ఇప్పుడున్న అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్నవాటిల్లో మూడొంతులు పార్టీ మీడియాలే, రాజకీయ పార్టీలకు మీడియాలుంటే తప్పుకాదు కావచ్చు. కానీ తమ ప్రత్యర్థి పార్టీలను, నాయకులను ఇంగితం మరచి రాజకీయంగా దెబ్బతీస్తాం..కడుక్కోలేని విధంగా బురద పూస్తాం అనే ఉన్మాదానికి దిగజారడాన్ని తప్పుపట్టాల్సిందే. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కొన్ని అగ్రశ్రేణి మీడియాలని జబ్బలు చరుకునే మీడియాల భాష చూపెట్టే ప్రసారాలు..ఎంచుకున్న డిబేట్‌లు పూర్తిగా కల్లు కాంపౌండ్‌లు, సారా బట్టీల స్థాయికి దిగజారిందని చెప్పడానికి సిగ్గుగా ఉంది.మన ప్రసారాలు..రాతలు సమాజం మీద తీవ్ర ప్రభావాన్ని చూపెడతాయనే విషయాన్ని ,మరచిన కొందరు జర్నలిస్టులు వివిధ టీవీల్లో చర్చల పేరిట నేడు చూపెడుతున్న విషయాలు సమాజానికి చేటు కల్గించేవే, ప్రభుత్వలోపాలను సరిచేసుకునే విధంగా ప్రజాసమస్యలే ప్రధాన అజెండాగా ఉండాల్సిన ఆ మీడియాలు కేవలం ఓ మహిళ శీలాన్ని పరీక్షించడానికి రోజుల తరబడి ఉపయోగిస్తున్నాయంటే ఇవి ఏ తరహా మీడియాలో అర్థం చేసుకోవచ్చు.ఇటీవల ఓ యూట్యూబర్ చిన్న పిల్లలను,మహిళలను కించపరుస్తూ అసభ్యకరంగా మాట్లాడటం చూశాం,ఆ వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.సదరు యూట్యూబర్‌పై కేసు నమోదయి కటకటాలపాల్కైన సంగతి తెలిసిందే.ఆ సంఘటన మరవకముందే ఏపీలో ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబ విషయాన్ని మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్న కొన్ని మీడియాల దిగజారుడు వ్యవహారంపై ప్రజలు ఛీకొడుతున్నారు. దేశంలో ఏ సమస్యలు లేవన్నట్లు ఓ రాజకీయ నాయకుడికి సదరు మహిళా ఉద్యోగితో సంబంధాన్ని అంటకడుతూ, రోజుల తరబడి చర్చలు చేయడం ముమ్మాటికి నీతి తప్పిన జర్నలిజమే.ఈ విషయంలో ఓ రాజకీయ నాయకుడిని ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో ఓ వర్గం మీడియా సదరు మహిళా ఉద్యోగిపై అసభ్య చర్చలు చేయడంతోపాటు ఆమె పరువును పూర్తిగా బజారున పెట్టి, ఆమె గౌరవాన్ని అత్యంత హీనంగా కించపర్చే చర్యలకు పూనుకోవడం ఖండిరచాల్సిందే. గమ్మత్తైన విషయం ఏంటంటే ఈ మీడియాలో కొద్ది రోజుల క్రితం ఆడపిల్లలను కించపరుస్తూ ఓ యూట్యూబర్ డార్క్ కామెడీ చేశాడని నానా రాద్ధాంతం చేశాయి. సదరు యూట్యూబర్‌కి ఉరిశిక్ష వేయాలనే తరహాలో చర్చలు చేపట్టడం మరింత విశేషం.సరిగ్గా వారం తిరగకముందే ఓ గిరిజన మహిళ ఇంటి విషయాన్ని సభ్యసమాజం సిగ్గుపడేలా చర్చలు చేస్తూ ఆ మహిళ పరువును నడిబజార్లోకి తీసుకొచ్చింది ఈ మీడియాలే..ఈ మీడియాలో పనిచేసే జర్నలిస్టులే.మరి ఇప్పుడు వీరికి ఏ రకం శిక్షలు వేసుకుంటారో వారికే తెలియాలి.ఇక కొన్ని ప్రధాన మీడియాలు తమ ప్రసారాలకు, డిబేట్లకు,లైవ్ ప్రోగ్రాంలకు పెట్టుకునే హెడ్డింగ్‌లు,థంబ్‌నైల్స్ పూర్తిగా దిగజారి ఉంటున్నాయి.ఒక 15 సంవత్సరాల క్రితం దాదాపు అన్ని మీడియాలు,పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు ఓ ప్రధాన పాఠాంగా అక్కడి సంపాదకులు,సీనియర్ జర్నలిస్టులు నేర్పేవారు.ఒక్క పదం కూడా బూతు ఉండరాదనే ఆంక్షలు ఉండేవి.ఉదాహరణకు పసుపుకు మద్దతు ధర ఎక్కడ? అని రాయాల్సి వచ్చే సందర్భంలో పసుపుకు అనే పదంలో చిన్న బూతర్థం దొర్లుతుందనే కారణంతో 'పసుపునకు మద్దతు ధర ఎక్కడ? అని తప్పక మార్చి రాయించేవారు.ఇదీ నాటి జర్నలిజం స్థాయి..నాటి పాత్రికేయ విలువల గొప్పతనం.కానీ నేడు ఓ ముఖ్యమంత్రిని పట్టుకుని అరెయ్..ఒరేయ్..నీకు దమ్ముందా.. మొగోడివా..తూ..నీ బతుకు..ఇలా రాయలేని బూతులను హెడ్డింగులుగా, థంబ్‌నైల్స్‌గా పెడుతూ అగ్రశ్రేణి మీడియాలని గొప్పలు చెప్పుకుంటున్నాయి.పైగా ఇలా పూర్తిస్థాయిలో బూతు మీడియాలుగా మారి పార్టీ పత్రికలుగా ఉండి పైగా తమదే అగ్రశ్రేణి అంటూ, ప్రభుత్వాల నుంచి కోట్లాది రూపాయలను ప్రకటనల రూపంలో కొల్లగొడుతున్న దగుల్బాజీ మీడియాల రాక్షసత్వం ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఓ పక్క పూర్తిగా పార్టీ మీడియాలుగా ఉంటూ పార్టీ చొక్కాలు కప్పుకున్న కార్యకర్తల్లా వార్తలు చదువుతూ ..డిబేట్లు చేస్తూ అక్రమ పద్ధతుల్లో కోట్లాది రూపాయలు సంపాదించి చివరికి అక్రిడేషన్లు అనే బూచిని చూపెట్టి ప్రభుత్వాలు పేద జర్నలిస్టులకు ఇచ్చే ఇండ్ల జాగలను కూడా కొట్టేసిన కేటుగాళ్ళగురించి ఇకన్నైనా పాత్రికేయ లోకం గుర్తించకపోతే యావత్ పాత్రికేయ మనుగడకే ప్రమాదం పొంచి ఉన్నది. కొందరు దగుల్బాజీ మీడియాల గుట్టు తెలిసి కూడా ప్రభుత్వాలు మీడియా వ్యవస్థలో కనీస మార్పులు తీసుకరావడానికి ప్రయత్నించకుండా ఇలాంటి చీకటి మాఫియాల మీడియాలకు వంగి వంగి సాగిలపడటం దురదృష్టకరం.ఇలాంటి చర్యలతో నిఖార్సయిన పాత్రికేయులు నేడు నడిరోడ్డున ఉన్నారు.కనీసం కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలో ఉండటం పాలకులు తలదించుకోవాలి. కనీసం పేదల కోటాలోన్కైనా సామాన్య,మధ్యతరగతి,పేద జర్నలిస్టులకు ఇండ్ల జాగలు ఇవ్వమంటే చీమకుట్టినట్లైనా చలనం లేని ఈ పాలకులను ఏం అనాలి?...ఏ కలంతో కడిగేయాలి.అందుకే తాజాగా తెలంగాణలో లక్షలాది మంది నిరుద్యోగులు చేస్తున్న ధర్నాలు,ముట్టడులకు కనీసం ప్రాధాన్యం ఇవ్వకుండా ఏపీలో ఓ మహిళా ఉద్యోగి గర్భాణికి కారకులెవరు? అనే అంశం మీద రోజుల తరబడి చర్చ పెట్టడంపై ఓ ఉద్యమకారుడు ఓ వీడియోలో చెప్పిన మాటలు వాస్తవ పరిస్థితికి అద్దంపడుతున్నాయి.' ఉద్యోగాలు లేక లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడి పోరుబాట పడితే ఈ సమస్య మీకు కళ్లకు కనబడలేదా? తెలంగాణలో స్టూడియోలు నిర్మించుకుని ఉంటూ ఏపీలో ఓ మహిళ ఉద్యోగి గర్భాణికి కారకులెవరు? అనే ఇంటి విషయాన్నే రోజుల తరబడి చూపెడుతున్నారే..అసలు మీకు సిగ్గుందా? తూ..మీ బతుకులు..అంటూ రాయలేని భాషలో సదరు ఉద్యమ కారుడు ఆ వీడియోలో ఆవేదన చెందడం నిజంగా ఆలోచించదగ్గ విషయమే.అదేవిధంగా మరో మహిళ విషయంలో ఓ ఛానెల్లో ఓ సీనియర్ జర్నలిస్టు ఏవో పిచ్చి మాటలు మాట్లాడితే సదరు టీవీ యాక్టర్ ప్రతిస్పందనగా పర్సనల్ విషయాలు తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడితే చెప్పుతో కొడతా అని వీడియో చేసి వార్నింగ్ ఇవ్వడం చూస్తే కొన్ని మీడియాల పెడమార్గాలను అర్థం చేసుకోవచ్చు.వ్యూస్,సంచలనాలు,డబ్బుల కోసం అన్కైతిక తోవలను వెతుకుతూ పవిత్ర పాత్రికేయ వృత్తిని సర్వనాశనం చేస్తున్న కొన్ని మీడియాలు,కొందరు జర్నలిస్టుల సిగ్గులేని న్కెజాన్ని కలంతో కడిగేయాల్సిందే..జనం తెలుసుకునేదాకా పోరాడాల్సిందే.

అధికారులే పరిష్కారా మార్గంలిచూపాలి

-చొక్కాకుల బంధ కబ్జా దారులులిపలు కుటుంబాలులిదౌర్జన్యం

-అధికారులే చర్యలు చేపట్టాలి

-గగ్గోలు పెడుతున్న గ్రామస్తులు

ఆమదాలవలస జూలై 17 జనం రిపోర్టర్ : శ్రీకాకుళం రూరల్ మండలంలోని చింతాడ రెవిన్యూ పరిధిలోని పురపాలక సంఘంలోని ఆరో వార్డు సప్త పుర పరిధిలో ఉన్న కాలింగ మన్నయ్యపేట గ్రామంలోని 5.60 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న చొక్కాకుల బంద ను కొందరు ఆక్రమణదారులు ఆక్రమించుకుని ఎత్తుగా మట్టి పోసి వివిధ రకాల మొక్కలు నాటి. అక్కడ బోరింగ్ దగ్గర కాలువ కప్పుడు పోయి దానికి మున్సిపల్ కార్మికులు పూడిక తీయడం మరిచారు. అలాగే గతంలో తప్పుడు ఆలోచన మార్గంతో అధికారులు పలు కుటుంబాలతో దౌర్జన్యంతో 295 సర్వే నెంబర్ గల గ్రామ కంఠం దగ్గర కాలువ తవ్వి వదిలేశారు . మళ్లీ అదే తప్పు చేయకుండా ఎదురుగా ఉన్న 290 సర్వే నెంబర్ గల 5.60సెంట్లు ప్రభుత్వం స్థలానికి డ్రైనేజ్ మురికి నీరు తరలించాలని మున్సిపల్ ఆఫీస్ కి సచివాలయం కి ఫిర్యాదు చేశాం ఇంతవరకు చర్యలు చేపట్టకపోవడంతో సమస్య చర్చి తీయగా చర్చ నీయంగా మారింది. అలాగే అధికార యంత్రాంగం వచ్చి చూసిన చుట్టుపక్కల పెద్దలు అది తప్పు తెలిసినా కానీ ఇదే పద్ధతిని ప్రశ్నిస్తే పలు కుటుంబాలు దౌర్జన్యం దిగి అడ్డదిడ్డంగా మాట్లాడి మమ్మల్ని ఆపేది ఎవరు అని వాదిస్తూ దౌర్జన్యం చేస్తున్నారు. అలాంటి వారిపై గ్రామం లో గ్రామస్తులు అధికారులే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై దృష్టి పెట్టి జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ వారితో పాటు పోలీస్ యంత్రాగం కలుగు చేసుకుంటే సమస్య వేగంగా తేలుతుందని గ్రామస్తులతో పాటు రైతులు ముక్త కంఠం తో కోరుతున్నారు.

రహదారి భద్రత చర్యలు తీసుకోండి

- ప్రదాన రహదారుల్లో అడ్డంగా పెరిగిన పొదలను తొలగించాలి

వి అర్ పురం, జూలై 17 జనం రిపోర్టర్ : నిత్యం ఏదో ఒక మూల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా వాటి నియంత్రణలో సంభందిత శాఖ అధికారులు పర్యవేక్షణ కరువైందనీ ఆయా గ్రామాల ప్రజలు అవేదన వెలిబుచ్చుతున్నారు. నిత్యం ప్రమాద సంఘటనలు జరుగుతున్నాయి.రహదారులు రక్త శిక్తం అవుతున్నాయి రహదారిలో పనులు చేసే సిబ్బందిలేరు ఆతి వేగం ఒక ఎత్తైతే ఆయా రహదారిలో పెరిగిన చెట్లూ రోడ్డుకుఅడ్డంగా ఇరువైపులా మూసి ఉన్న పొదలు హెచ్చరిక బోర్డులు లేకపోవడం అనేక రోడ్డు ప్రమాదాలకు నిలయంగా దర్శన మిస్తున్నాయనీ ఆయా గ్రామాల ప్రజలు వాహన చోధకులు ప్రయాణికులు వాపోతున్నారు. మండలంలో ప్రధాన పర్యాటక ప్రాంతమైన పోచవరం జీడిగుప్ప వెళ్లే అర్ అండ్ బి రహదారులు మధ్యలో ఏపుగాగా అడ్డంగా పెరిగిన పొదలు రోడ్డు కు ఇరువైపులా పెరిగి ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఈప్రమాదాలు చోటు చేసుకుంటున్న దుస్థితి ఉందని పలువురు నుండి సర్వత్రా విమర్శలు వెళ్లు వెత్తూతున్నాయి. రోడ్డు మధ్యలో గుంతలు పూడ్చాలి అడ్డంగా ఉన్న పొదలు తొగించాలి ఇవేమీ ఈ రోడ్డులో చేయక పోవడం హెచ్చరిక బోర్డులు అన్ని మలుపులు వద్ద విధిగా ఏర్పాటు చేయాలి ఇదిలా ఉంటే వాహన చోదకులు భద్రత ప్రమాణాలు తీసుకొని. అతి వేగం తగ్గిస్తే మంచిదని ఆయా గ్రామాల ప్రజలు నుండి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

శ్రీదేవి భూదేవి సమేత అమ్మవారికి ప్రత్యేక పూజలు.

పొన్నూరు జూలై 17 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధ శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా శ్రీదేవి,బుదేవి సమేత మహావిష్ణువు కు అష్టోత్తర కలశాబి షేకం శ్రీ దశా వతార దేవాలయంలో రంగ రంగ వైభవంగా జరిగింది. దేవాలయ పూజారులు ఉదయమున అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో తుల్లి మిల్లి శ్రీనివాస్ పర్యవేక్షించారు.

గురుకుల కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే శిరీష దేవి

విద్యార్థిని ల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

రాజవొమ్మంగి, జూలై 17 జనం రిపోర్టర్ : రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ బుధవారం ఆకస్మికంగా రంపచోడవరం లోని బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, గురుకుల జూనియర్ కళాశాల లను పరిశీలించడం జరిగింది ఎమ్మెల్యే అక్కడి కళాశాల భోజనశాల ను తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులు భోజనం చేసే సమయం కావడంతో ఎమ్మెల్యే శిరీష దేవి కూడా విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం కళాశాల, పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ నీటి సమస్య ఉందని,అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో కోతుల బెడద ఎక్కువ ఉండటంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిబ్బంది ఆమె దృష్టికి తెచ్చారు.సంబధిత అధికారులతో మాట్లాడి సమస్యలన్నీ పరిష్కారిస్తామని వారికి ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన, డిప్యూటీ వార్డెన్ పద్మావతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.వై. భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు సలాది బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా అంతర్గాం కేంద్రంలో షరబత్ పంపిణీ చేసిన- మజీద్ కమిటీ సభ్యులు...

రామగుండం జూలై 17 జనం రిపోర్టర్ : అంతర్గాం మండల కేంద్రంలో మొహరం పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదులో ప్రార్థనలు చేసి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కులమతాలకు అతీతంగా, అంతర్గాం మండల కేంద్రంలో జామా మజీద్ కమిటీ గోలివాడ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శరభత్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర మొహరం పుణ్య దినాల సందర్భంగా అమరవీరుడు ఇమామ్ హుస్సేన్ న్ సమాజం కోసం ప్రాణ త్యాగం చేశారు. తప్ప అన్యాయమైన అధికారానికి తలొగేది లేదు అని ఇదే ఆదర్శంగా ఇతరుల క్షేమాన్ని కాంక్షిస్తూ జీవితాన్ని గడపడమే మన కర్తవ్యం కావాలి అని అప్పుడే సమాజం వికసిస్తుంది. ఈ పండుగ అందరికీ శుభం కలగాలని ,సుఖ సంతోషాలు కలగజేయాలని ఆ అల్లాను వేడుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం జామా మసీదు అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, ఉపాధ్యక్షులు ఎండి బాస్మియా ,జనరల్ సెక్రెటరీ ఎండి శంషుద్దీన్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి జాకీర్ ,ఎండి అల్తాఫ్ ,గోలివాడ మజీద్ అధ్యక్షులు ఎండి షరీఫ్, ఉద్దీన్ ఉపాధ్యక్షులు నన్నే సాహెబ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏం డి జలీల్ ,అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి మెహరాజ్ ఉద్దీన్ ,కమిటీ సభ్యులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సింగరేణి విశ్రాంత భార్య, భర్తలకు ఉచిత వైద్య పరీక్షలు...



కూకట్ పల్లి జూలై 17 జనం రిపోర్టర్ : హైదరాబాద్ "వై"జంక్షన్ వద్ద గల "ఆమోర్"హాస్పిటల్స్ వారు సింగరేణి విశ్రాంత దంపతులకు ఈ నెల 23,24 తేదీలలో ఉదయం 9-30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించగలరు.కావున ఈ క్రింది ఫోన్ నంబర్స్ 04066069999 లేదా పి.ఎన్. నాగేంద్ర ప్రసాద్ 9848123822 ఫోన్ చేసి ముందస్తుగా, రిజిస్ట్రేషన్ చేసుకోగలరని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు కె.బీరయ్య,బి.రాజయ్య,కోశాధికారి ఎం.విజయ బాబు, సంయుక్త కార్యదర్శులు ఎస్.నర్సింగ్ రావు,గీస కనకయ్య, సలహాదారులు టి.ఉమాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఖరీఫ్ పంటకు భూపతిపాలెం రిజర్వాయర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే శిరీష దేవి, విజయభాస్కర్

రైతులందరూ సస్యశ్యామలంగా ఉండాలి

రాజవొమ్మంగి,జూలై 17 జనం రిపోర్టర్ : రంపచోడవరం డివిజన్ పరిధిలోని భూపతిపాలెం రిజర్వాయర్ ప్రాజెక్టు మధ్యతరహ నీటి పారుదల ప్రాజెక్టు ఈ ప్రాజెక్టును గోదావరి నది యొక్క ఉపనది అయిన సీతపల్లి వాగుపై భూపతిపాలెం దగ్గరలో నిర్మించారు ఖరీఫ్ సీజన్ పురస్కరించుకుని బుధవారం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి జలాశయం నీటిని విడుదల చేశారు ఈకార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు వివరాలు తెలియజేస్తూ భూపతిపాలెం గ్రామము, రంపచోడవరం మండలం, తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నది.జలాశయ పూర్తి నీటినిల్వ సామర్థ్యం 0.645 శలకోటి ఘనపటడగులు ఈ ప్రాజెక్టు క్రింద 11,520 ఎకరముల గిరిజన భూముల ఆయకట్టుకు నీటి పారుదల సౌకర్యము కల్పించుటకు ప్రతిపాదించబడినది. ఈ 11,526 ఎకరములలో రంపచోడవరం మండలంలో 19 గ్రామాలకు సంబంధించి 6,231 ఎకరములకు మరియు గంగవరం మండలములో 13 గ్రామములకు సంబంధించి 5,295 ఎకరములకు నీటిపారుదల సదుపాయము కల్పించబడినది.ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన 3 గ్రామాలలో గల 150 కుటుంబాలకు సంబంధించి 1072.42 ఎకరాల భూమి ముంపునకు గురి అయినది. ఈ 3 గ్రామాలలో 1 గ్రామం సంపూర్ణంగాను మరో 2 పాక్షికంగా ముంపునకు గురి అయినవి. ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన నష్టపోయిన కుటుంబాలకొరకు 3 పునరావాస మరియు పునర్నిర్మణ కాలనీలు సంభందించిన 149 ఇళ్ళు నిర్మించబడి వారిని అక్కడకి తరలించబడినది ఈ పునరావాస మరియు పునర్నిర్మణము కొరకు అయిన మొత్తం వ్యయం రూ.6.115 కోట్లు.ఈ ప్రాజెక్టు 2005 లో ప్రాదించుబడి 2011 లో మరియు కాలువ పనులు పూర్తి అయినవి.అని భూపతిపాలెం ప్రాజెక్టు జలాశయ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతిపాలెం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.పి నాగేశ్వరరావు, డీఈ లు పి. శ్రీనివాస రావు,రాజ కుమారి, మండల పార్టీ అధ్యక్షులు సురేష్ బాబు, మాజీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై.నిరంజినీ దేవి,చవలం బాపిరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు జనార్ధన్ తదితర నాయకులు పాల్గొన్నారు

జులై 21న. జరిగే తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్ యూనియన్ రాష్ట్ర 5వ. మహాసభను జయప్రదం చేయండి.....

ఈ నరేష్ అధ్యక్షులు పెద్దపెల్లి జిల్లా మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు....

రామగుండం జూలై 17 జనం రిపోర్టర్ : తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ. మహాసభలు తేదీ:21-జూలై-2024న. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరుగుతున్న సందర్భంలో మహాసభల వాల్పోస్టర్ ను గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయం వద్ద తేది: 17-జూలై-2024న. ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లామోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ పాల్గొని మాట్లాడుతూ. ఆటో అండ్ మోటార్ రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఈ రంగంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్, రన్ రోడ్డు ప్రమాదాల చట్టాన్ని రద్దు చేయాలని, ఈ చట్టం వల్ల డ్రైవర్లకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, దీని వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న. ఇల్లందులో మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర 5వ. మహాసభ జరుగుతుందని,ఈ మహాసభలో మోటార్ రంగం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తులో కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుంది.కాబట్టి అన్ని రకాల వాహన డ్రైవర్లు ఈ మహాసభ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రవికుమార్, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆడెపు శ్రీనివాస్, ఎన్ సంతోష్, ప్రవీణ్, గంధం శ్రీనివాస్, తిరుపతి,కాంపెల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల బరువు ..!

రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న కేంద్ర ప్రభుత్వం రెట్టింపు సంగతి పక్కనబెడితే పలు రాష్ట్రాల రైతుల ఆదాయం గణనీయంగా తగ్గినట్టు స్టాండింగ్ కమిటీ నివేదిక సమర్పించింది. "2022 మార్చిలో విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం 2015-16-2018-19 మధ్య కొన్ని రాష్ట్రాల్లో రైతుల ఆదాయం పడిపోయింది. జార?ండ్‌లో రైతుల ఆదాయం నెలకు రూ.7,068 నుంచి రూ.4,895కి, మధ్యప్రదేశ్‌లో రూ.8,339కి రూ.9,740 నుంచి రూ.9,877కి, నాగాలాండ్‌లో రూ.11,428 నుంచి రూ.9,877కి, ఒడిశాలో రూ.5,274 నుంచి రూ.5,112కి తగ్గాయి" ఆదాయం రెట్టింపు ముచ్చట దేవుడెరుగు కానీ రైతుల పెట్టుబడి వ్యయాన్ని రెట్టింపు చేసిందనేది ప్రభుత్వ వ్యవసాయ విధానాలను పరిశీలిస్తే మనకు అవగతం అవుతుంది. సబ్సిడీలతో, రుణమాఫీలతో కార్పొరేట్ వ్యవస్థకు వంతపాడుతూ దేశానికి వెన్నుముకై నిలిచిన రైతులపై ఎరువుల భారం వేస్తూ కేంద్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుంది. 'రైతు పండించిన పంటలకు కల్పించే మద్దతు ధరకు, ఎరువుల ధరకు పొంతన లేకుండానే 2022 సంవత్సరంలో ఎరువుల ధరలు 50 శాతం పెంచి రైతాంగాన్ని ఒక్కసారిగా అగాథంలో నెట్టిన కేంద్ర ప్రభుత్వం దీనికి కుంటి సాకుగా అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ముడి సరుకు ధరలు పెరిగినట్లు చెబుతోంది. ముడి సరుకు ధరలు పెరిగితే వాటిని భరించాల్సిన కేంద్రం ఆ భారాన్ని రైతులపై మోపుతూ వారి నడ్డిని విరుస్తూ మళ్లీ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాననడం చూస్తుంటే, హత్య చేసినోడే హంతకుడి కోసం వెతికినట్లు ఉందని రైతులు వాపోతున్నారు..

రైతు నడ్డి విరిచే చర్యలు

గడిచిన పదేండ్ల కాలంలో కేంద్రం గుడ్డిగా ఎరువుల ధరలను పెంచుతూ యూరియా, డీఏపీ వినియోగాన్ని తగ్గించేలా ప్రచారం చేయమని రాష్ట్రాలకు చెబుతోంది. రైతులు ఎక్కువగా వాడే 28.28.0 ఎరువు ధరను 50 శాతం, పోటాష్ ధరను 100 శాతానికి పైగా పెంచేశారు. 2021 ఏడాది చివర్లోని 90 రోజుల్లోనే ఈ ఎరువుల ధరలు 970 నుండి 1700 రూపాయలకు పెరగడం శోచనీయం. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాడు మరి నేడు ఎంవోపీ, కాంప్లెక్స్ ఎరువు ధరలు ఏ విధంగా పెరిగాయనేది ఒకసారి పరిశీలిద్దాం 2014-15లో కాంప్లెక్స్ ఎరువుల ధర 50 కేజీలకు 890-1210 రూపాయల మధ్య ఉండగా అది 2024-25 సంవత్సరం వచ్చేసరికి ఏకంగా 1700-1900 రూపాయలకు పెంచింది. ఈ విధంగా పంటలకు ఇచ్చే మద్దతు ధరలకు, పెంచుతున్న ఎరువుల ధరలకు పొంతన లేకపోవడంతో చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితికి వస్తున్నారు..

ఎరువుల సబ్సిడీకి మంగళం

ప్రభుత్వాలు దశాబ్దాల నుండి ఎరువులపై కొనసాగించిన రాయితీ విధానాన్ని తుంగలో తొక్కుతూ సేంద్రియ సాగును ప్రోత్సహించే 'పీఎం ప్రణామ్' సాకుతో ఈ ఆర్థిక సంవత్సరం ఎరువుల సబ్సిడీలో కేంద్రం 22.25 శాతం కోత పెట్టింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై సబ్సిడీ రూ.2.54 లక్షల కోట్లు ఉండగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రైతులకు ఎరువులపై ఇస్తున్న రాయితీని రూ.1.75 లక్షల కోట్లకు తగ్గిస్తున్నట్టు ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలిపారు. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీని తగ్గిస్తుండడంతో అకస్మాత్తుగా ఎరువుల ధరలు భారీగా పెరిగి అంతంత మాత్రంగా ఉన్న రైతుల జేబుపై కన్నేసింది.

సబ్సిడీని కొనసాగించాలి

ఎరువుల ధరలను పెంచడం మూలనా రైతులకు తీరని నష్టం జరుగుతుంది. ఎరువుల ధరలను చిన్న, సన్నకారు రైతులకు అందుబాటు ధరలోకి తీసుకొచ్చి, అదనంగా మోపుతున్న జీఎస్టీ సుంకాన్ని రద్దు చేసి అన్నదాతపై అదనపు భారాన్ని మోపకుండా చూడాల్సిన అనివార్య బాధ్యతను కేంద్రం గుర్తెరగాలి. ఎరువుల ముడి సరుకులపై అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన ధరలను కేంద్రమే భరించి.. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎరువుల సబ్సిడీ విధానాన్ని రైతుల సంక్షేమ దృష్ట్యా కొనసాగించాలి. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కేంద్రం తీసుకొచ్చిన ప్రణామ్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. దాన్ని సాకుగా చూపి ఎరువులపై సబ్సిడీని వెనక్కి తీసుకోవడం ఉత్తమ చర్య కాదు .. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న కేంద్రం ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలి.. కేంద్రం పెంచిన ఎరువుల ధరలను వెనక్కి తీసుకొవాలి. రైతు బతుకే దేశానికి అన్నం మెతుకు. జై కిసాన్ నినాదాన్ని, నినాదంగానే భావిస్తున్న కేంద్రం అది నినాదం కాదు ప్రభుత్వం బాధ్యత అని గుర్తించాలి..

ఫోటోగ్రాఫర్ సాంకేతిక మార్పు చెందినప్పుడే మనుగడ సాధ్యం.

పున్నూరు జూలై 17 జనం రిపోర్టర్ : మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఫోటోగ్రాఫర్ సాంకేతిక పరంగా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ జిలాని పేర్కొన్నారు. పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా కార్యవర్గం చే ఫోటో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు జిల్లా అధ్యక్షులు కోసూరి మాధవరావు బుధవారం స్థానిక అబ్దుల్ కలాం షాదీ ఖానా నందు ప్రమాణ స్వీకారం చేయించారు.ది పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షులుగా ఆర్కే రామకృష్ణ ,గౌరవ సలహాదారులు గా గంగాధర్ , వెంగళ రెడ్డి లు కన్వీనర్: షేక్ రహంతుల్లా కోఆర్డినేటర్ గా బి .ప్రసాద్, అధ్యక్షులుగా మొహమ్మద్ జిలాని ఉపాధ్యక్షులుగా గేరా సుధీర్ కార్యదర్శిగా డిబిజి తిలక్ ,సహాయ కార్యదర్శి గా షేక్ జానీ, కోశాధికారి గాబొమ్మిశెట్టి రామాంజనేయులు (రాము), కార్యవర్గ సభ్యులు గా షేక్ బాజీ,అత్యాల నోవా,గుర్రం పరమయ్య, కె .ఆంజనేయులు, ఆలపాటి సృజన్ ,గేరా చంటి లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన జిలాని మాట్లాడుతూ అసోసియేషన్ ఫోటోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ లోని సభ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని, ఐడి కార్డులు, ప్రమాద బీమా(ఇన్సూరెన్స్) చేయించడంతోపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయటం ద్వారా ఫోటోగ్రాఫర్లు సాంకేతికపరంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్క సభ్యుడు సహకరించడం ద్వారానే ఇది సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కోసూరి మాధవరావు మాట్లాడుతూ పొన్నూరు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ గత ఎన్నో సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్లకు సేవలు అందిస్తున్నదని, పొన్నూరు అసోసియేషన్ కు కావలసిన సహకారాన్ని తమ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి పరిష్కరించే విధంగా అసోసియేషన్ ముందుకు రావాలని, నూతన కార్యవర్గం అసోసియేషన్ సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వాతీ కలర్ ల్యాబ్ అధినేత ఉన్నవ అనిల్ మాట్లాడుతూ అసోసియేషన్ కు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు . నూతన కార్యవర్గ సభ్యులను వారు అభినందించారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన మహమ్మద్ జిలాని ,డిబిజి తిలక్ లను అసోసియేషన్ సభ్యులు, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రవి రాకేష్ దేవ్, ఎన్ బాలకృష్ణ లతోపాటు రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు సాయిరాం మురళి, సీసీ సాంబయ్య, ఎస్ ఎల్ కలర్ ల్యాబ్ అధినేత మురళి, కొల్లా ఫోటో స్టోర్స్ అధినేత పున్నారావు, డిజి సుబ్బారావు, షేక్ సుభాని , అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతే...

అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో మహిళల సంఖ్య తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తుంది. రానురాను లింగ నిష్పత్తిలో వస్తున్న వ్యత్యాసం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. గత దశాబ్దకాలం పైగా అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో వివాహం కాని బ్రహ్మచారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గడంపై జనాభాలో చైతన్యం రాకపోతే భవిష్యత్‌లో వివాహ వ్యవస్థే కాదు, సామాజిక సమతుల్యత కూడా దెబ్బతినే అవకాశం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఆడపిల్ల పుడితే సహించలేని తత్వంతో భ్రూణ హత్యలకు పాల్పడటం, ఒకే బిడ్డ విధానానికి తల్లిదండ్రులు మొగ్గుచూపడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులతో బిడ్డలు కనడంపై ఆచితూచి ముందుకు వెళ్లడం లాంటి కారణాలు అమ్మాయిల కొరతకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

అమ్మాయిల కొరతతో..

"ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలి " అని గతంలో పెద్దలు పిల్లలు పెళ్లీడుకు వచ్చిన సమయంలో చెప్పిన మాట. కానీ ప్రస్తుత తరుణంలో అనేక దేశాల్లో పెళ్లి వయస్సు మూడు పదుల నుండి నాలుగు పదులు దాటుతున్నా అమ్మాయిల కొరతతో పెళ్లి కాని ప్రసాదుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలోని అత్యధిక జనాభా గల చైనా లాంటి దేశంలో అమ్మాయిలు లేకపోవడంతో 30 మిలియన్ల మంది బ్రహ్మచారులుగా మిగిలిపోయినట్లు 2021 మే14న ఆ దేశ జనాభా లెక్కలు విడుదల సందర్భంగా పెళ్లికాని ప్రసాదులు వివరాలను ప్రకటించారు. సగటున ఈ దేశంలో 111 మంది పురుషులు ఉంటే కేవలం 100 మంది మాత్రమే అమ్మాయిలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చైనాలో తల్లిదండ్రులు ఒకే బిడ్డ విధానాన్ని అనుసరించడం, అబ్బాయిలనే ఇష్టపడే తీరు కారణంగా ఆడబిడ్డల సంఖ్య అక్కడ గణనీయంగా తగ్గుతుంది. ఆ దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆడపిల్లల పట్ల విముఖత కారణంగా విపరీత పరిణామాలు జరుగుతున్నాయనే వార్తలు వెలువడుతున్నాయి.ఆడపిల్లల కొరతతో ఇతర దేశాల నుండి బాలికలను అక్రమ రవాణా చేయడం , పొరుగు దేశాల నుండి అమ్మాయిలను కొనుగోలు చేసి అనైతిక కార్యక్రమాలు చేసే పరిస్థితి దాపురించింది.

ఉత్తరాది సంబంధాలకు వేట

మన దేశంలో కూడా ఆడపిల్లల పట్ల కొన్ని వర్గాల్లో ఉన్న అహేతుకమైన భావనతో నేడు లింగ నిష్పత్తిలో యువతుల సంఖ్య తగ్గిపోవడానికి కారణమవుతుంది. ఈ వ్యత్యాసం కారణంగానే దేశంలోని పలు రాష్ట్రాల్లోని యువకులకు అమ్మాయిలు దొరక్కపోవడంతో వివాహాలు జరగడం లేదు. ఒక అంచనా ప్రకారం 1000 మంది యువకులు ఉంటే కేవలం 928 మంది మాత్రమే యువతులు ఉన్నారు . దీంతో అమ్మాయిలు దొరక్క పెళ్లిళ్లు కాకపోవడంతో బ్రహ్మచారుల సంఖ్య పెరిగిపోతుంది. తమిళనాడులో అగ్రవర్ణ కులమైన బ్రాహ్మణ సామాజికవర్గంలో అమ్మాయిలు దొరక్క 40 వేల మంది యువకులకు ఉత్తరాది రాష్ట్రాల్లో సంబంధాలు

వెతుకుతున్నారు . పెళ్లి సంబంధాల కోసం మా తరపున ప్రత్యేక ఉద్యమం చేపట్టామని అక్కడి బ్రాహ్మణ సంఘాలు నాయకులు ప్రకటించిన సందర్భాలను చూసాం. గుజరాత్ లో బలమైన పటేళ్ల సామాజికవర్గంలో ముఖ్యంగా కడ్వా పటేళ్ల వర్గంలో స్త్రీ , పురుష నిష్పత్తిలో వ్యత్యాసం అనేక సమస్యలను సృష్టిస్తుంది. పటేళ్లలో కొంతమంది ఇతర ప్రాంతాలకు చెందిన అమ్మాయిలను ఎదురుకట్నం ఇచ్చి మరీ వివాహాలను చేసుకుంటున్నారు.

అమ్మాయి దొరికితే చాలు..

తెలుగు రాష్ట్రాల్లో కూడా అమ్మాయి సంఖ్య తగ్గడంతో చాలామంది యువకులకు వివాహాలు జరగడం లేదు. ముఖ్యంగా బ్రాహ్మణ, వైశ్య , క్షత్రియ , కాపు సామాజివర్గాల్లో యువతుల సంఖ్య తగ్గడంతో బ్రహ్మచారులు పెరిగిపోతున్నారు. గతంలో సామాజిక కట్టుబాట్లు, ఆచారాలు, శాఖలు అంటూ చెప్పుకొచ్చే ఆయా సామాజిక వర్గాల వారు అన్నిటినీ బ్రేక్ చేసి అబ్బాయిలకు అమ్మాయి దొరికితే చాలు పెళ్లిచేద్దాం అనే పరిస్థితికి వచ్చారు. అమ్మాయిల కొరతతో ఎదురవుతున్న పరిస్థితులపై సమాజంలో మార్పు రావలసిన అవసరం ఉంది. ప్రభుత్వాలు ఆడబిడ్డల ఆవశ్యకతపై ఎంత చైతన్యం తీసుకొస్తున్నా సమాజంలో మార్పు రాకపోతే ఫలితాలు అందే అవకాశం లేదు . భ్రూణ హత్యలను అరికట్టడంతో పాటు తల్లిదండ్రుల్లో అవగాహన రావల్సిన అవసరం ఉంది. ఒకే బిడ్డ చాలు అనే భావన వీడాల్సిన సమయం ఆసన్నమైంది. దైనందిక జీవితంలో యవతీయువకులకు పెరుగుతున్న ఒత్తిడి పిల్లలు పుట్టకపోవడానికి కారణాలను అన్వేషించుకోవాల్సిన అవసరం కూడా ఉంది. పరిస్థితుల్లో మార్పు రాకపోతే ప్రపంచవ్యాప్తంగా లింగనిష్పత్తిలో వచ్చే వ్యత్యాసం కారణంగా ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గి దుష్ఫలితాలు తలెత్తే అవకాశాలున్నాయి.

కేబినెట్ భేటీ తర్వాత మంత్రులతో సీఎం భేటీ.. కీలక ఆదేశాలు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది.. పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. ఇక, మంత్రి మండలి సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో సమావేశం అయ్యారు సీఎం చంద్రబాబు.. కూటమి ప్రభుత్వం నెల రోజుల పని తీరుపై చర్చించారు.. ప్రభుత్వం పూర్తిగా లోటు బడ్జెట్టులో ఉందని గ్రహించి మసలుకోవాలంటూ మంత్రులకు కీలక సూచనలు చేశారు.. హెచ్‌వోడీలతో సహా శాఖలకు సంబంధించిన అంశాలపై నెల నెల సమీక్షలు చేపట్టాలని మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు.. తమ తమ శాఖలకు చెందిన పరిస్థితిని ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు.. మంత్రులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని చంద్రబాబు సూచనలు చేశారు.. పార్టీ కార్యాలయంలో మంత్రులు అందుబాటులో ఉండాల్సిందేనని.. మరోసారి స్పష్టం చేశారు చంద్రబాబు.. అధికారాన్ని తలకెక్కించుకోవద్దని మంత్రులకు ఉద్బోధించారు ఏపీ సీఎం.. ఎమ్మెల్యేలతో పంతాలకు పోకుండా.. మంత్రులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు చంద్రబాబు.. కేబినెట్ భేటీలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు ఆమోదం లభించింది.. కొత్త ఇసుక విధానానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. కొత్త ఇసుక పాలసీపై త్వరలో విధి విధానాలను రూపొందించనుంది ఏపీ ప్రభుత్వం.. మరోవైపు.. పౌర సరఫరాల శాఖ రూ. 2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం.. ఎన్డీడీసీ నుంచి రూ. 3200 కోట్ల రుణానికి వ్యవసాయ, సహకార కార్పొరేషన్లకు ప్రభుత్వ గ్యారంటీకి కేబినెట్ పచ్చజెండా ఊపింది.. ఇక, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఏపీ కేబినెట్ సమావేశంలో చర్చ జరగగా.. ఈ నెల 22వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేబినెట్.. ఈ నెల 22వ తేదీ నుంచి మూడు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే ఛాన్స్ ఉంది.. గవర్నర్ ప్రసంగంతో ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.. కాగా, శ్వేత పత్రాలు ప్రస్తావనను అసెంబ్లీలో తేవాలని నిర్ణయం తీసుకుంది ఏపీ కేబినెట్..

నామినేటెడ్ పదవులపై
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

నామినేటెడ్ పదవులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారిని మరిచిపోమని చెప్పుకొచ్చారు. కొద్ది రోజులుగా ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టుల పైన కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో సీట్లు దక్కని వారితో సహా... మూడు పార్టీల్లో కీలక స్థానాల్లో ఉన్న వారు నామినేటెడ్ పదవుల పైన ఆశలు పెట్టుకున్నారని వారిలో జనసేన నుంచి ఆశావాహులు ఉన్నట్టు తెలిపారు. పదవుల కోసం కాదు ప్రజా సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు కోసం కలిసి పోటీ చేశామనే విషయాన్ని జన సైనికులు గుర్తు పెట్టుకోవాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని మర్చిపోమని స్పష్టం చేశారు.. హరిప్రసాద్ కు గుర్తింపు లభించినట్టే అందరికీ గుర్తింపు ఉంటుందన్న పవన్ ఆ విధంగానే నామినేటెడ్ పోస్టులు ఉంటాయని స్పష్టం చేశారు.

చిన్న దేశాల్లో కన్నా భారత్ కార్మికుల సంపాదన తక్కువ

న్యూఢిల్లీ : చిన్న దేశాలైన పాకిస్థాన్, నైజీరియాల్లోని కార్మికులతో పోలిస్తే భారత్‌లోని కార్మికులు తక్కువ సంపాదిస్తున్నారని కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేరా మంగళవారం ధ్వజమెత్తారు. దీంతో దేశ జనాభాలో గణనీయమైన భాగం తక్కువ జీవన ప్రమాణాలతో జీవిస్తోందని మండిపడ్డారు. జిడిపి వృద్ధి పరంగా భారత్‌ను మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని ప్రధాని తన కల గురించి చెప్తుంటారని, కానీ వాస్తవికత అందుకు భిన్నంగా ఉందని పవన్ ఖేరా స్పష్టం చేశారు. పాకిస్థాన్, నైజీరియాల కంటే తమ కార్మికులకు తక్కువ వేతనం ఇచ్చే దేశాలలో భారత దేశం ఉందని ఎక్స్‌లో తెలిపారు. తక్కువ వేతనం కలిగిన పదిదేశాల జాబితాను కూడా పోస్ట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా అత్యల్ప వేతనాలు ఉన్న 10 దేశాల జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉందని, కార్మికులు నెలకు సగటున కేవలం 45 డాలర్లు మాత్రమే సంపాదిస్తున్నారని, ఇది దాదాపు రూ.3,500కి సమానమని ఆయన పేర్కొన్నారు. కనీస వేతనం నైజీరియాలో 76 డాలర్లు, ఉజ్బెకిస్థాన్‌లో 80 డాలర్లు, పాకిస్థాన్‌లో 114 డాలర్లు, ఫిలిప్పైన్స్‌లో 128 డాలర్లు, ఇండోనేషియాలో 130 డాలర్లు, వియాత్నంలో 140 డాలర్లు మరియు ఉక్రెయిన్‌లో 177 డాలర్లుగా ఉంది. చిన్న దేశాల్లో కూడా కనీస వేతనం గణనీయంగా అధికంగానే ఉందని, అర్మేనియా 187 డాలర్లు కాగా, కజక్‌స్థాన్ 188 డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు.

పెద్దిరెడ్డి అడ్డాలో 900 ఎకరాల భూములు స్వాహా
మ్యాటర్ లాగిన సీఎం చంద్రబాబు

ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరిగిన అక్రమాలపై సీఎం చంద్రబాబు నాయుడు ఫోకస్ పెట్టారని తెలిసింది. అమరావతిలోని సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రంలో ఆయన పరోక్షంగా మాజీ మంత్రి, పుంగనూరు వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చెయ్యడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. పుంగనూరు మండలంలోనే ఏకంగా 982 ఎకరాల అనాధీనం భూమిని రాచమార్గంలో వైసీపీ నాయకులకు రాసిచ్చేశారని, ఆ విషయంలో పూర్తి సమాచారం సేకరిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పడం కలకలం రేపుతోంది. పుంగనూరు మండలంలోని రాగానిపల్లెలోనే ఈ మొత్తం ఈ 982 ఎకరాల ఆక్రమణ తతంగం జరిగిందని వెలుగు చూసింది, చిత్తూరు జిల్లాకు చెందిన ఓ పెద్దాయన ఈ తంతంగం నడిపించారని చంద్రబాబు నాయుడు పరోక్షంగా పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మీద విరుచుకుపడ్డారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ పాలనలో జరిగిన అక్రమ మైనింగ్ పై విచారణ జరుగుతున్న సమయంలోనే సీఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు ప్రధాన్యత సంచరించుకుంది. పుంగనూరు మండలంలో స్వాహా చేసిన భూముల విలువ సుమారు రూ. 100 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇదే సమయంలో అక్రమ మైనింగ్ కు సంబంధించి పూర్తి సమాచారం బయటకు లాగుగతున్నారని వెలుగు చూసింది. పుంగనూరు నియోజక వర్గంలో ప్రభుత్వం, ప్రైవేటు భూముల ఆక్రమణలపై విచారణ జరిపించాలని ప్రజలు మనవి చేస్తున్నారని, ఆ ధిశగా అధికారులు సమాచారం సేకరించి పూర్తి వివరాలు ఆరా తీస్తున్నారని సీఎం చంద్రబాబు పరోక్షంగా చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ నాయకులు చెప్పినట్టు విననని మైనింగ్ యజమానులను బెదిరించారని, అప్పటికీ వాళ్లు లొంగకపోవడంతో సుమారు రూ. 250 కోట్లు జరిమానా విధించారని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం జరిమానా విధించిన వారిలో ఒక్కరైనా వైసీపీ నాయకుడు ఉన్నారా అని చెప్పాని టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మదనపల్లె నియోజక వర్గంతో పాటు తన సొంత నియోజక వర్గంలోని శాంతిపురం మండంలోని అక్రమ క్వారీలను పరిశీలించడానికి తనకు కూడా అప్పట్లో అవకాశం ఇవ్వలేదని, గత వైసీపీ పాలన మొత్తం అవినీతి మయం అయ్యిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మాజీ మంత్రి పెద్దిరెడ్డి అడ్డా అయిన సోమల మండంలో సుమారు 70 ఎకరాల అటవి భూములను వైసీపీ నాయకులు అక్రమించుకున్నారని, అందులోని కొన్ని ఎకరాల్లో మామిడి చెట్టు నాటుకున్నారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. మేము నీతికి, నిజాయితీకి మారు పేరు అని చెప్పుకునే జగన్ కాని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ఈ విషయాలు తెలీవా అని చంద్రబాబు ప్రశ్నించారు. పుంగనూరు అసెంబ్లీ నియోజక వర్గంలో గత ఐదు సంవత్సరాల్లో జరిగిన అక్రమ మైనింగ్, ఇసుక దందా, భూ ఆక్రమణలపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని, పూర్తి సమాచారం చేతికి వచ్చే వరకు సైలెంట్ టా ఉండాలని సీఎం బావించారని తెలిసింది.

తెలంగాణలో ఫిరాయింపుల చట్టం అమలవ్వదా

ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వివిధ స్థాయిలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. రాజకీయ పార్టీల ద్వారానే ఎన్నికల ప్రక్రియ, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం సాధ్యమవుతుంది. ఒక రాజకీయ పక్షం తరపున ఎన్నికైన శాసన సభ్యులు అధికారం కోసం రాజకీయ విలువలు పాటించకుండా అవకాశవాదంతో పార్టీలను తరచుగా మారడం ఫిరాయించడం వల్ల రాజకీయ అస్థిరత్వం, ప్రజాభిప్రాయం వమ్ము కావడం జరుగుతుంది. దీనిని అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర స్థాయిలో అనేక ప్రయత్నాలు జరిగాయి.

అధికారంలో ఉన్న పార్టీలోకి..

2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ పార్టీ, బీఎస్పీ, టీడీపీ పార్టీల నుంచి ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది. నాటి ఆ పార్టీల పరిస్థితే నేటి బీఆర్ఎస్ పార్టీకి ఎదురైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 119 నియోజక వర్గాలలో కాంగ్రెస్ 65 స్థానాలు, బీఆర్ఎస్ 39 స్థానాల్లో గెలవగా కంటోన్మెంట్ స్థానం ఖాళీ అవ్వడంతో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. జూన్- జూలై మాసంలో మొత్తం 9 మంది ఎమ్మెల్యేలు ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయించిన వారిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టును ఆశ్రయించినది. అయితే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఎమ్మెల్యేలే కాక ఎమ్మెల్సీలు ఆరుగురు ఉన్నారు. ఇలా బీఆర్ఎస్ నాయకులందరూ కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఆ పార్టీలో ఉండాలని ఆర్థికపరమైన పనుల కొరకు, ఆస్తుల రక్షణ, వివిధ కారణాలతో తమ కింది స్థాయి కార్యకర్తల అభిప్రాయం సేకరించకుండానే పార్టీ మారుతున్నట్లు తెలుస్తోంది.

పార్టీ ఫిరాయింపుల చట్టం

1967వ సంవత్సరంలో నాలుగవ లోకసభలో పెండేకంటి వెంకటసుబ్బయ్య మొట్టమొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల చట్టంపై ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. 1985వ సంవత్సరంలో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల చట్టం రూపొందించడం జరిగింది. దీనిని 10వ షెడ్యూల్లో చేర్చిరు. 2003వ సంవత్సరంలో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా కొన్ని సవరణలతో 2004 నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ఒక రాజకీయ పార్టీలో మొత్తం శాసన సభ్యులలో 2/3వ వంతు సభ్యులు వేరుపడి మరొక పార్టీలోనికి చేరినా, స్వతంత్రంగా వేరొక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకున్నా.. అలాంటి వారికి ఈ చట్టంలోని అనర్హతలు వర్తించవు. అయితే, లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ స్పీకరు, రాష్ట్ర విధానసభ స్పీకర్ డిప్యూటీ స్పీకర్, విధాన పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్లు తమ పదవికి రాజీనామా చేసినా లేదా పదవీకాలం ముగిసిన తరువాత వేరొక పార్టీలోకి చేరినప్పటికీ వారి సభ్యత్వం రద్దు కాదు. ఈ ఫిరాయింపులను ఫ్లోర్ క్రాసింగ్, కార్పెట్ క్రాసింగ్, పార్టీ హాపింగ్, వాకా జంపింగ్ అని కూడా అంటారు.

ఈ చట్టంలోని లోపాలు, ప్రయోజనాలు..

ఈ చట్టం ద్వారా రాజకీయ సుస్థిరత సాధించవచ్చు, అవకాశవాద, అధికారిక పూరిత రాజకీయాలను అరికట్టవచ్చును. రాజకీయ పార్టీలలో అవినీతి అనైతిక ప్రవర్తనలను దీని ద్వారా నిరోధించవచ్చు. లోపాల విషయానికి వస్తే ఈ చట్టం సభ్యుల స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ, నిరసన హక్కును హరిస్తుంది. సభాధ్యక్షుల నిర్ణయం రాజకీయ పక్షపాతంతో కూడుకొని ఉండవచ్చు. మూకుమ్మడి ఫిరాయింపులను ప్రోత్సహిస్తుంది. సభాధ్యక్షులు పార్టీ ఫిరాయింపులపై ఫిర్యాదులు వచ్చినప్పుడు తమ నిర్ణయాన్ని వెలువడకుండా మితిమీరిన కాలయాపన చేస్తున్నారు. కోర్టు తీర్పు కేశం మేఘ చంద్ర సింగ్, సచిన్ పైలెట్ కేసు 2020 పార్టీ ఫిరాయింపుల చట్టంలో సభాధ్యక్షులు పార్టీ ఫిరాయింపు అనర్హత ఫిర్యాదులపై మూడు నెలల్లో తమ తీర్పు చెప్పాలని, నిర్ణయించి అధికారాన్ని సభాధ్యక్షులు కాకుండా స్వతంత్ర ట్రిబ్యునల్‌కి బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ఈ తీర్పు ద్వారా వెల్లడించింది. అయితే తెలంగాణలో నేడు విచ్చలవిడిగా జరుగుతున్న ఫిరాయింపుల పర్వాన్ని అడ్డుకునే శక్తి ఫిరాయింపుల చట్టానికి ఉందా అనేది పెద్ద ప్రశ్న.

ముసుగు మనుషులు

'సుగుణం మేలిముసుగు, దుర్గుణం దొంగముసుగు' అన్నాడు ఫ్రెంచ్ రచయిత, రాజనీతిజ్ఞుడు విక్టర్ హ్యూగో. 'కరోనా' కాలంలో మనుషులందరికీ ముసుగులు అనివార్యంగా మారాయి. మహమ్మారి కాలంలో మూతిని, ముక్కును కప్పి ఉంచే ముసుగులు లేకుంటే మాయదారి మహమ్మారి రోగం మరెందరిని మట్టుబెట్టేదో! ముసుగులు పలు రకాలు. అన్నింటినీ ఒకే గాటన కట్టేయలేం. పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రం కుదరదు కదా! అనివార్యంగా ధరించే ముసుగులు కొన్ని, మతాచారాల కారణంగా ధరించే ముసుగులు ఇంకొన్ని- ఇవి ప్రమాదకరమైన ముసుగులు కాదు. ఇలాంటి ముసుగుల చాటున ఉన్న మనుషులను గుర్తించడమూ అంత కష్టం కాదు. అయితే, వచ్చే చిక్కంతా దేవతా వస్త్రాల్లాంటి ముసుగులతో మన మధ్య తిరుగుతుండే మనుషులతోనే! కనిపించని ముసుగులు ధరించే మనుషుల బతుకుల్లో లెక్కలేనన్ని లొసుగులు ఉంటాయి. వాటిని దాచుకోవడానికే ముఖాలకు దేవతావస్త్రాల ముసుగులను ధరిస్తుంటారు. అలాంటివారు మన మధ్య ఉంటూ, మనతోనే సంచరిస్తుంటారు. మనం పనిచేసే కార్యాలయాల్లో, మనం నివసించే కాలనీల్లో ఉంటారు. ముసుగులకు చిరునవ్వులు అతికించుకుని మనల్ని పలకరిస్తుంటారు కూడా! వాళ్లను ముసుగులతో తప్ప ముఖాలతో గుర్తుపట్టలేని పరిస్థితికి చేరుకుం టాం. వాళ్ల అసలు ముఖాలను పోల్చుకునే సరికి కనిపించని ఊబిలో కూరుకుపోయి ఉంటాం. గాంభీర్యం చాలా గొప్పగా ఉంటుంది గాని, చాలా సందర్భాల్లో అది పిరికిపందలు ధరించే ముసుగు. అలాగే, పలు సందర్భాల్లో భూతదయా ప్రదర్శనలు క్రౌర్యానికి ముసుగుబీ బహిరంగ వితరణ విన్యాసాలు లుబ్ధబుద్ధులకు ముసుగుబీ నిరంతర నీతి ప్రవచనాలు అలవిమాలిన అవినీతి పనులకు ముసుగుబీ సర్వసంగ పరిత్యాగ వేషాలు సంపన్న వైభోగాలకు ముసుగు- ఇలా చెప్పుకుంటూ పోతే ముసుగుల జాబితా కొండవీటి చేంతాడు కంటే పొడవుగా తయారవుతుంది. 'ఒక్క బంగారు ముసుగు అన్ని వైకల్యాలనూ కప్పిపుచ్చుతుంది' అన్నాడు ఇంగ్లిష్ నాటక రచయిత థామస్ డెకర్. బంగారు ముసుగులు తొడుక్కోవడం అందరికీ సాధ్యమయ్యే పని కాదు. అందుకని తెలివిమంతులు దేవతా వస్త్రాల ముసుగులలో తమ తమ లొసుగులను కప్పిపుచ్చుకుంటూ, నిక్షేపంగా సమాజంలో పెద్దమనుషులుగా చలామణీ అయిపోతుంటారు. ఇలాంటి పెద్దమనుషుల అసలు ముఖాలేవో గుర్తించడం దుస్సాధ్యం. ముసుగుల మాటునున్న ముఖాలను గుర్తించేలోపే అమాయకులు కాటుకు గురైపోతారు. సాధారణంగా ముసుగులు నాటకాది ప్రదర్శనల వేషధారణలో భాగంగా ఉంటాయి. ఇటీవలి కాలంలో ముసుగులూ వేషాలూ దైనందిన జీవితంలో నిత్యకృత్యాలుగా మారిపోయాయి. అతి వినయం ధూర్త లక్షణానికి ముసుగు. 'వదనం పద్మదళాకారం వచశ్చందన శీతలం/ హృదయం కర్తరీ తుల్యం, అతి వినయం ధూర్త లక్షణం' అని మనకో సుభాషిత శ్లోకం ఉంది. అలాగే, 'జటిలో ముండీ లుంభిత కేశః/ కాషాయాంబర బహుకృత వేష/ పశ్యన్నపిచ న పశ్యతి మూఢో/ ఉదర నిమిత్తం బహుకృత వేషం' అన్నాడు ఆదిశంకరుడు. పైన ఉదహరించిన సుభాషిత శ్లోకాన్ని, ఆదిశంకరుడి శ్లోకాన్ని గమనిస్తే, ముసుగులూ వేషాలూ ఆనాటి నుంచే ఉన్నట్లు అర్థమవుతుంది. కాకుంటే, అప్పటివి సత్తెకాలపు ముసుగులు. అతి తెలివిని ప్రదర్శించబోయిన అమాయకపు వేషాలు. ప్రధానంగా వాటి ప్రయోజనం ఉదర నిమిత్తానికే పరిమితమై ఉండేది. కేవలం ఉదర నిమిత్తం వేసుకునే ముసుగులూ వేషాల వల్ల ఎంతో కొంత వినోదమే తప్ప సమాజానికి పెద్దగా చేటు ఏమీ ఉండదు. అయినా, ఆనాటి సమాజంలోని ప్రాజ్ఞులు ముసుగులనూ, వేషాలనూ నిరసించేవారు. అలాంటివారి నిరసనల వల్ల ముసుగులూ వేషాలూ శ్రుతి మించకుండా ఉండేవి. అప్పట్లో ముసుగులకూ వేషాలకూ పెద్దగా ప్రచారం ఉండేది కాదు. అంతగా జనాదరణ ఉండేది కాదు. సినిమాలు వచ్చాక చిత్రవిచిత్ర వేషాలకు ప్రచారమూ పెరిగింది. నాటకాలు, సినిమాలు మాత్రమే వినోద సాధనాలుగా ఉన్న కాలంలో నటీనటులు మాత్రమే పాత్రోచిత వేషాలు వేసేవారు. సమాజంలో పెద్దమనుషుల ముసుగులో ఉండే వేషధారులు అక్కడక్కడా మాత్రమే ఉండేవారు. ఇక స్మార్ట్‌ఫోన్లు చేతిలోకి వచ్చాక మనుషులంతా వేషధారులుగా మారిపోయిన పరిస్థితి దాపురించింది. కృత్రిమ మేధ తోడయ్యాక మనుషుల అసలు ముఖాలను పోల్చుకోవడమే కష్టమయ్యే పరిస్థితి వాటిల్లింది. ఇప్పుడు నటీనటులే కాదు, వారికి పోటీగా దేశాధినేతలు కూడా యథాశక్తిగా దేవతావస్త్రాల ముసుగులను తొడుక్కుని, రకరకాల వేషాలతో నవరసాభినయ చాతుర్యంతో జనాలను విస్మయంలో ముంచెత్తుతున్నారు. 'స్మార్ట్' వేషాల సంగతి ఒక ఎత్తయితే, ఇప్పుడు చైనాలో సిలికాన్ ముసుగులు అందుబాటులోకి వచ్చాయి. ఇవి అలాంటిలాంటివి కావు, అల్ట్రా రియలిస్టిక్ ముసుగులు. ఒక నలభయ్యేళ్ల వ్యక్తి ఒక వృద్ధుడి ముఖాన్ని పోలిన సిలికాన్ ముసుగు వేసుకుని నేరాలకు పాల్పడిన సంగతి బయటపడటంతో కలకలం మొదలైంది. సిలికాన్ ముసుగుల చట్టబద్ధతపై కూడా చర్చ మొదలైంది. అయినా, ఎంత సిలికాన్ ముసుగులైతే మాత్రం అవేమైనా దేవతా వస్త్రాల ముసుగులా? అసలు ముఖాలను ఎంతకాలం దాచగలవు పాపం?!

మంకీ ట్రాప్ గురించి విన్నారా..
తెలియకుండానే అందరూ..!

మంకీ ట్రాప్ ఏంటీ అనుకోకండి. ఎందుకుంటే తెలియకుండానే మన అందరం ఈ ట్రాప్‌లో పడిపోతున్నాం. చేజేతులారా జీవితాలని నాశనం చేసుకుంటున్నాం. నిజానికి మన పెద్దవాళ్లు కొన్నింటిని వదిలేసేందుకు ఇష్టపడితేనే హాయిగా ఉండగలం అని చెబుతుంటారు. కానీ మనం వదలం. పట్టుకుని కూర్చొంటాం. జరగాల్సిన నష్టం జరిగేటప్పటికే మనం ఉండం. ఇలా ఈ భూమ్మీద ఎందరో ఈ విధంగానే ప్రవర్తిస్తున్నారు. అసలు ఏంటీ ట్రాప్..? అంతలా మనం ఆ ట్రాప్‌లో ఎలా పడతామంటే.. రెండు రోజుల క్రితం పేపర్లో వచ్చిన వార్త పరిశీలిస్తే..భాగ్యనగరంలో ఒక బిక్షగాడు మృతి.. పోస్టుమార్టం లో తేలింది ఏమిటంటే, అతనుకు 14 రోజుల నుంచి భోజనం లేదు... అంటే ఆకలి మరణం. ఇది కూడా పెద్ద సంచలన వార్త ఏమి కాదు, కానీ ఈ వార్తలోని కొసమెరుపు ఏమిటంటే బిక్షగాడి సంచిలో అక్షరాల మొత్తం 1లక్ష 34 వేల రూపాయలు దొరికాయి. న్యూస్ హెడ్డింగ్ కూడా ఇదేను. "బిచ్చగాడి దగ్గర భారీ మొత్తం". ఇక్కడ... విషయం ఏమిటంటే అంత డబ్బు ఉంచుకున్న బిక్షగాడు ఒక పూట ఆహారం ఎందుకు తీసుకోలేకపోయాడు? అదీ తన ప్రాణం పోతున్నా.. 14 రోజుల నుంచి ఆకలితో ఉన్నాడు.. తప్ప డబ్బు ఎందుకు ఖర్చు పెట్టలేకపోయాడు? ఏమిటి ఈ మనస్తత్వం ? ఇటువంటి దౌర్భల్యం మనందరిలో కూడా ఉంటుందా? అంటే.. అవుననే చెబుతుంది మానసిక శాస్త్రం.

మంకీ ట్రాప్ అంటే..

దీన్నే "మంకీ ట్రాప్" అంటారు. ఇది ఎక్కువగా ఆఫ్రికాలోని ఒక తెగ వారు ఉపయోగిస్తారు. వాళ్లు కోతులను వేటాడటానికి చెట్టు తొర్రలో కానీ, పుట్టలో కానీ, ఇవి కాకపోతే ఎండు కొబ్బరికాయలో ... ఖచ్చితంగా కోతి చేయపట్టే అంత రంధ్రం చేస్తారు. ఈ రంధ్రం ప్రత్యేకత ఏమిటంటే ఇది కోతి చేయి పట్టే అంత పెద్దది గా మరియు.. కోతి పిడికిలి బయటికి రానంత చిన్నదిగా ఉంటుంది.. ఇక ఈ రంధ్రంలో కోతి కి కావలసిన అరటికాయనో వేరుశనగ గింజలనో పోసి ఉంచుతారు. దీనికి ఆశ పడిన కోతి రంధ్రములో చేయి పేట్టి వాటిని పట్టుకుంటుంది. కానీ పిడికిలిని మాత్రం బయటికి తీయలేక పోతుంది. సరిగ్గా ఇదే సమయంలో ఆ తెగ వారు ఆ కోతిని పట్టుకుంటారు. గమ్మత్తుగా మనుషులు తనను సమీపిస్తున్న... ప్రమాదం పొంచి ఉన్న.. కోతి మాత్రం ఆ పిడికిల్ని తెరవలేకపోతుంది. తాను పట్టుకొన్నది వదలలేక పోతుంది. చివరికి దొరికిపోతుంది. దీన్నే సింపుల్ గా మంకీ ట్రాప్ అంటాము. నిజంగా మనకు ప్రమాదమని.. నష్టమని తెలిసినప్పటికినీ కొన్నిటిని మనం వదులుకోలేకపోతే..? అయితే ఇటువంటి మంకీ ట్రాప్‌లో మనం ఉన్నట్లే.. కష్టపడి సంపాదించుకున్న డబ్బులను దాచిపెట్టుకొని ..ఆసుపత్రికి వెళ్ళటానికి కూడా మనసు రాక.. తనువు చాలించిన వారు చాలా మందే సమాజంలో ఉన్నారు. డబ్బు నిజంగా మనిషిని అంతగా కట్టి పడేస్తుందా?? అంటే..డబ్బు కాదుకాని మన తత్వం మనల్ని ట్రాప్‌లో పడేస్తుంది. నిశితంగా పరిశీలిస్తే మన నష్టాన్ని మనం అంత తొందరగా వదులుకోలేము అనిపిస్తుంది..... చచ్చిన బిచ్చగాడిని చూసి నవ్వుకునే మనము .. మనకు తెలియకుండానే మనం కూడా అదే ట్రాప్ లో ఉన్నామనే విషయం గ్రహించకపోవడం విశేషం. ఎప్పుడో తెగిపోయిన ఒక బంధాన్ని పట్టుకొని ఇప్పటికి ఏడుస్తున్న వాళ్ళము ఎంతమంది లేం? ఒక్క మాట పంతానికి పోయి ఇంకెన్నో బంధాలను దూరం చేసుకుని ఒంటరిగా మిగిలిపోయిన వాళ్లు మనలో లేరా? వ్యాపార లాభాలు అంటూనో, పేరు ప్రతిష్ఠలంటూనో వృత్తికి అంకితం అయిపోయి తన కుటుంబాన్ని పిల్లల్ని నిర్లక్ష్యం చేసిన పెద్దలు ఉన్నారు. అందుకే చిన్న మోతాదులో కానీ, పెద్ద మోతాదులో కానీ మనం కూడా ఇటువంటి ట్రాప్‌లో ఏమైనా ఉన్నామేమో? చెక్ చేసుకోవాలి. అది బంధం కావచ్చు, డబ్బు కావచ్చు, కీర్తి కావచ్చు.. మనల్ని పట్టేసి ఉంచుతుందేమో గమనించుకోవాలి. అవసరానికి దాన్ని వదులుకోగలమో లేదో చూసుకోవాలి. అప్పుడే మనము ఈ ట్రాప్ నుంచి బయటపడగలం. ఉదాహారణకు..

మనల్ని ఏడిపించే జ్ఞాపకాలు...
నో చెప్పలేని మోహమాటలు...
తిరిగి అడగలేని అప్పులు...
దండిచలేని ప్రేమలు...
ఊపిరి సలపనివ్వని పనులు...
ఒత్తిడి పెంచే కోరికలు....
ఆరోగ్యాన్ని హరించే సంపాదనలు...
పేరు కోసం తీసే పరుగులు....
అన్నీ మంకీ ట్రాప్ లే!!

అందుకే కొన్నిటిని వదిలేయడం అలవాటు చేసుకుందాం..... మరింత మనశ్శాంతిగా...ప్రశాంతముగా" ఉండేందుకు ప్రయత్నించండి అని చెబుతున్నారు మనస్తత్వ నిపుణులు.

తెలుగులో రైతు రుణమాఫీపై ఉత్తర్వులు..
వెంకయ్యనాయుడు అభినందలు

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా, పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని ఎప్పటినుంచో సూచిస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. తాజాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ మార్గదర్శకాలపై తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం అని తెలిపారు. "ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు... ప్రజలకు సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన సమాచారం ఉండాలని నేను ఎప్పటినుంచో చెబుతున్నాను. ప్రజల సౌలభ్యానికి ప్రాధాన్యతనిస్తూ, తెలుగులో ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు కి, ఈ ఉత్తర్వుల రూపకల్పనలో పాలుపంచుకున్న ఇతర అధికారులు, సిబ్బందికి అభినందనలు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇక నుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు.

ఏపీలో ఉచిత బస్సు ప్రయాణం అమలు ఎప్పటి నుంచి..

కేబినెట్‌లో నిర్ణయం!!

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. ఈ విధానాన్ని ఆగస్టు 15వ తేదీ నుంచి అమలు చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేంశంలో నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారికంగా వెల్లడించారు. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చామని, అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇపుడు సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూడా అమల్లోకి తెస్తామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉంది. దీంతో ఏపీ అధికారులు ఈ రెండు రాష్ట్రాల్లో పర్యటించి పథకం అమలవుతున్న తీరును పరిశీలించారు. ప్రధానంగా జీరో టికెట్ విధానంపై రెండు రాష్ట్రాల్లో అధ్యయనం చేశారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, రూట్లకు అనుగుణంగా ఈ పథకాన్ని అమలు చేయాలనే అంశంపై అధికారులు ఫోకస్ పెట్టారు. దీనిపై ఇప్పటికే ఓ నివేదిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

ఢిల్లీ మార్చ్‌కి సిద్ధమవుతున్న రైతులు..

మరోసారి రైతులు ఆందోళలనకు సిద్ధమవుతున్నారు. హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లోని శంభు వద్ద హర్యానా ప్రభుత్వం రోడ్ బ్లాక్ చేయడాన్ని ఇటీవల అక్కడి హైకోర్టు తప్పబట్టింది. వెంటనే బారికెట్లను తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో రైతులు ఢిల్లీకి మార్చ్‌గా చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ లేదా రాంలీలా మైదాన్‌లో శాంతియుతంగా తమ నిరసన తెలుపుతామని భారతీయ కిసాన్ యూనియన్ ఏక్తా సిద్ధూపూర్ ప్రెసిడెంట్ జగ్జీత్ సింగ్ దల్లెవాల్ తెలిపారు. పంటలకు కనీస మద్దతు ధర, రుణమాఫీ, రైతులకు ఫించన్లు వంటి డిమాండ్లతో మరోసారి ఆందోళన చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఫిబ్రవరిలో రైతులు ఢిల్లీకి మార్చ్ చేసేందుకు సిద్ధమైన తరుణంలో శంభు వద్ద వీరిని పోలీసులు అడ్డుకున్నారు. అప్పటి నుంచి రోడ్డుని బ్లాక్ చేసి ఉంది. అయితే, ఇటీవల వీటిని తొలగించాలని పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు ఆదేశించింది. వీటి వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతోందని హైకోర్టు పేర్కొంది. శాంతిభద్రతల సమస్య అని పేర్కొంటూ హైకోర్టు తీర్పును హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. మరోసారి తమను అడ్డుకుని, రోడ్డును బ్లాక్ చేస్తే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని రైతు నాయకులు హెచ్చరిస్తున్నారు. మార్చిలో జరిగిన నిరసనల్లో నవదీప్ సింగ్ అనే రైతు నాయకుడు అరెస్ట్ చేయబడ్డాడు. ఇతనికి సంఘీభావం తెలిపేందుకు రేపు, మరుసటి రోజు అంబాల వద్ద శాంతియుత నిరసన ప్లాన్ చేసినట్లు దల్లేవాల్ తెలిపారు. నవదీప్ సింగ్ హత్యాయత్నం సహా అల్లర్లను ప్రేరేపించడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

ఉగ్రవాదాన్ని రూపుమాపి శాంతిభద్రతలను నెలకొల్పుతాం

జమ్మూ డివిజన్ దోడాలో సోమవారం రాత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌లో కెప్టెన్ సహా నలుగురు జవాన్లు వీరమరణం పొందారు. ఈ ఘటనపై యావత్ భారతమంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. ఉగ్రదాడి ఘటనపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఉగ్రవాదాన్ని రూపుమాపి ఈ ప్రాంతంలో శాంతిభద్రతలను నెలకొల్పేందుకు కట్టుబడి ఉన్నామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దోడాలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో జవాన్లు వీరమరణం పొందారని తెలిసి బాధపడ్డానన్నారు. అమరజవాన్ల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు దేశం అండగా నిలుస్తోందన్నారు. తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని.. ఉగ్రవాద అంతం చేయడానికి, ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు సైనికులు కట్టుబడి ఉన్నారు. అదే సమయంలో సైన్యం, పోలీసులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి తప్పనిసరిగా ప్రతీకారం తీర్చుకుంటామని జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ఎల్‌జీ మనోజ్ సిన్హా సంతాపం ప్రకటించారు. బలిదానాలకు ఖచ్చితంగా ప్రతీకారం తీసుకుంటామన్నారు. అమరులైన జవాన్ల కుటుంబాలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంతాపం ప్రకటిస్తూనే బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. భారత సైన్యంపై ఉగ్రదాడులు పెరగడం ఆందోళనకరమన్నారు. జమ్మూకశ్మీర్‌లో భారత సైనికులపై ఉగ్రదాడులు ఆందోళన కలిగిస్తున్నాయని.. ఇందుకు బీజేపీ తప్పుడు విధానాలే కారణమని మండిపడ్డారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది.. భారత సైన్యంలోని అన్ని స్థాయి అధికారులు దోడాలో తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ దుఃఖ సమయంలో భారత సైన్యం మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తోంది అని పేర్కొన్నారు.

ప్రవక్త జీవితంలో ముఖ్య ఘట్టం.. మొహర్రం

ఇస్లామీయ క్యాలండర్ ప్రకారం సంవత్సరంలోని మొదటి నెల 'మొహర్రం '. ప్రతి సంవత్సరం ఈ నెల వస్తూనే ముహమ్మద్ ప్రవక్త (స) వారి జీవితంలోని ఓ ముఖ్యమైన ఘట్టం మనసులో మెదులుతుంది.

అదే 'హిజ్రత్'. (మక్కా నుండి మదీనాకు వలస).

హిజ్రత్ తరువాతనే ధర్మానికి జవసత్వాలు చేకూరాయి, ధర్మం ఎల్లెడలా విస్తరించింది. ధర్మ పరిరక్షణ, మానవ సేవ, మానవులకు సత్య సందేశాన్ని అందించడం లాంటి మహత్తర ఆశయం కోసం కష్ట నష్టాలను సహించాల్సి వచ్చినా, చివరికి స్వదేశాన్ని విడిచి వలస వెళ్ళవలసి వచ్చినా వెనకాడకూడదనే విషయాన్ని ముహర్రం ప్రతి సంవత్సరం విశ్వాసులకు గుర్తు చేస్తూ ఉంటుంది. దేవుడు భూమ్యాకాశాలను సృష్టించిన నాటినుండి నెలల సంఖ్య పన్నెండు మాత్రమే. వాటిలో నాలుగు పవిత్ర మాసాలు'. అందులో 'మొహర్రం' కూడా ఒకటి. ప్రవక్త(స) ప్రవచనం ప్రకారం: 'పన్నెండు నెలలు ఒక సంవత్సరం. అందులో నాలుగు నెలలు గౌరవప్రదమైనవి. జుల్ ఖ అద, జుల్ హిజ్జ, ముహర్రమ్, రజబ్. కనుక ఈ నెలలో ఎక్కువగా సత్కార్యాలు ఆచరిస్తూ పాపాలకు దూరంగా ఉండాలి. సమాజంలో సత్యం, న్యాయం, ధర్మం, మానవీయ విలువల పరిరక్షణకు కృషి చేయాలి. సమాజంలో ప్రబలిన అన్ని రకాల చెడులను రూపుమాపడానికి ప్రయత్నం చేయాలి. సతతం దైవ భీతి (తఖ్వా) తో గడపాలి. అప్పుడే దైవ సహాయం లభిస్తుంది. ఈ నెల ఘనతకు సంబంధించి ముహమ్మద్ ప్రవక్త(స) ఇలా అన్నారు. 'ముహర్రం అల్లాహ్ నెల. రమజాన్ ఉపవాసాల తరువాత శ్రేష్టమైన ఉపవాసాలు ముహర్రం ఉపవాసాలే.' (సహీహ్ ముస్లిం: 2755) రమజాను ఉపవాసాలు ఫర్జ్ కాక ముందు ఆషూర (ముహర్రం పదవ తేది) ఉపవాసం విధిగా ఉండేది. అదే రోజు కాబాపై కొత్తవస్త్రం కప్పేవారు. ప్రవక్త మహనీయులు మదీనాకు వలస వెళ్ళిన తరువాత, అక్కడి యూదులు రోజా (ఉపవాసం) పాటించడం గమనించారు. అది ముహర్రం పదవ తేదీ. (యౌమె ఆషూరా) అప్పుడు ప్రవక్త వారు, 'ఏమిటి ఈరోజు విశేషం?' అని వారిని అడిగారు. దానికి వారు, 'ఇది చాలా గొప్పరోజు. ఈ రోజే దైవం మూసా ప్రవక్త(అ) ను, ఆయన జాతిని ఫిరౌన్ బారినుండి రక్షించాడు. అప్పుడు మూసా ప్రవక్త, దైవానికి కృతజ్ఞతగా రోజా పాటించారు. కనుక మేము కూడా ఆయన అనుసరణలో ఈ రోజు ఉపవాసం పాటిస్తాము'. అని చెప్పారు. అప్పుడు ప్రవక్తమహనీయులు, 'మూసా ప్రవక్త అనుసరణలో రోజా పాటించడానికి మీకంటే మేమే ఎక్కువ హక్కుదారులం' అని చెప్పి, తమ అనుచరులకు రోజా పాటించమని ఉపదేశించారు. ముహర్రం మాసం 9, 10 లేదా 10, 11 కాని రెండురోజులు రోజా (ఉపవాసం) పాటించాలి. ఆషూరా ఉపవాసం పాటించడం వల్ల గత సంవత్సరకాలం పాపాలు మన్నించబడతాయని కూడా ఆయన సెలవిచ్చారు.

(సహీహ్ ముస్లిం 1162).

మొహర్రం నెల ప్రాముఖ్యం, హజ్రత్ ఇమామె హుసైన్ (ర) అమరత్వం మామూలు విషయం కాదు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ధర్మసంస్థాపన, దైవప్రసన్నతే ధ్యేయంగా సాగిన సమరంలో హజ్రత్ ఇమామె హుసైన్, ఆయన పరివారం వీరమరణం పొందారు. అందుకని ఆయన ఏ లక్ష్యం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి అమరుడయ్యారో మనం దాని నుంచి ప్రేరణ పొందాలి. సమాజంలో దుర్మార్గం ప్రబలినప్పుడు, ఉన్మాదం జడలు విప్పినప్పుడు, విలువల హననం జరుగుతున్నప్పుడు, సమాజ శ్రేయోభిలాషులు, న్యాయప్రేమికులు, పరిసమాజం తక్షణం స్పందించాలి. న్యాయం కోసం, ధర్మం కోసం, మానవీయ విలువల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా పోరాడాలి. ఇదే ఇమామె హుసైన్ అమరత్వం మనకిస్తున్న సందేశం.

(17, బుధవారం మొహర్రం - యౌమె ఆషూరా)

కాకతాళీయంగా 'కర్బలా' సంఘటన కూడా ఇదే రోజున జరగడం వల్ల దీని ప్రాముఖ్యత మరింతగా పెరిగిపోయింది. అంతమాత్రాన ముహర్రం నెలంతా విషాద దినాలుగా పరిగణించనక్కర లేదు. ఎందుకంటే సత్యం కోసం, న్యాయం కోసం, ధర్మం కోసం, విలువల కోసం, హక్కులకోసం, ఇస్లామీయ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం హజ్రత్ ఇమామె హుసైన్ (ర) అమరగతి పొందిన చారిత్రక రోజది. అమరత్వం అనేది మానవ సహజ భావోద్రేకాల పరంగా బాధాకరం కావచ్చునేమోగాని, విషాదం ఎంతమాత్రం కాదు. 'కర్బలా' సాక్షిగా ఒక విశ్వాసి పోషించవలసిన పాత్రను ఆయన ఆచరణాత్మకంగా నిరూపించారు. అందుకే ఆ మహనీయుడు అమరుడై దాదాపు వేయ్యేండ్ల సంవత్సరాలు కావస్తున్నా, నేటికీ కోట్లాదిమంది ప్రజలకు, ప్రజాస్వామ్య ప్రియులకు ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలిచారు. అందుకే ప్రతియేటా 'మొహర్రం' నెలలో ఆయన త్యాగాన్ని ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు స్మరించుకుంటారు.

రాజ్యసభలో 86కు తగ్గిన బీజేపీ బలం

మిత్రపక్షాలతో కలిపి 101 మంది మద్దతు ఇతరుల సాయంతో బిల్లులు గట్టెక్కే అవకాశంన్యూఢిల్లీ: రాజ్యసభలో బీజేపీ బలం మరింత తగ్గిపోయింది. ఆ పార్టీ పక్షాన ఉన్న నలుగురు నామినేటెడ్ సభ్యుల పదవీకాలం శనివారం ముగిసింది.ఎదీంతో పెద్దల సభలో బీజేపీ బలం 86కు పడిపోయింది. దీంతో ఎన్డీఏ సభ్యుల సంఖ్య కూడా 101కి తగ్గింది. సభలో ప్రస్తుతం 226 మంది సభ్యులు ఉన్నారు. 19 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అయితే ఏడుగురు నామినేటెడ్ సభ్యులు, ఇద్దరు స్వతంత్రులు, అన్నా డీఏంకే, వైసీపీ వంటి స్నేహపూర్వక పార్టీల మద్దతు ఉన్న కారణంగా రాబోయే బడ్జెట్ సమావేశాల్లో కీలక బిల్లులు ఆమోదం పొందే అవకాశం ఉంది. నామినేటెడ్ కేటగిరీలో ఖాళీగా ఉన్న స్థానాలను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేస్తే బీజేపీకి మిత్రులు, ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. నామినేటెడ్ సభ్యులు రాకేష్ సిన్హా, రాం షకల్, సోనాల్ మాన్సింగ్, మహేష్ జెఠ్మలానీ శనివారం పదవీవిరమణ చేశారు. రాజ్యసభకు నామినేట్ అయిన తర్వాత వీరు బీజేపీకి చేరువయ్యారు. నామినేటెడ్ సభ్యుడైన గులాం అలీ కూడా బీజేపీకే మద్దతు ఇస్తున్నారు. ఆయన 2028 సెప్టెంబరులో రిటైర్ అవుతారు. ప్రభుత్వ సిఫార్సు మేరకు రాష్ట్రపతి 12 మంది సభ్యులను ఎగువ సభకు నామినేట్ చేస్తారు. వీరిలో ఏడుగురు సభ్యులు బీజేపీతో జట్టు కట్టనప్పటికీ తీర్మానాలు, బిల్లులు ఆమోదం పొందే సమయంలో పాలక పక్షం వైపే ఉంటారు. ప్రస్తుతం సభలో ఖాళీగా ఉన్న 19 స్థానాల్లో జమ్మూకాశ్మీర్ నుండి నాలుగు, నామినేటెడ్ స్థానాలు నాలుగు, అస్సాం, బీహార్, మహారాష్ట్ర నుండి రెండు చొప్పున, హర్యానా, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర నుండి ఒక్కో స్థానం చొప్పున ఉన్నాయి. జమ్మూకాశ్మీర్ మినహా మిగిలిన 8 రాష్ట్రాలకు చెందిన 11 స్థానాలు గత నెలలో ఖాళీ అయినవే. వీరిలో 10 మంది లోక్సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. తెలంగాణలో బీఆర్ఎస్కు చెందిన కె. కేశవరావు గత నెలలో రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరారు. రాజ్యసభలో మొత్తం స్థానాల సంఖ్య 245. ఖాళీగా ఉన్న 19 స్థానాలు పోను ప్రస్తుతం సభలో 226 మంది సభ్యులు ఉన్నారు. మెజారిటీకి 114 సీట్లు అవసరం కాగా ఎన్డీఏకు 101, ప్రతిపక్ష ఇండియా కూటమికి 87 మంది సభ్యులు ఉన్నారు. అధికార, ప్రతిపక్ష కూటములకు దూరంగా ఉన్న సభ్యుల సంఖ్య 29. ఎన్డీఏకు ఇద్దరు స్వతంత్రులు, ఏడుగురు నామినేటెడ్ సభ్యుల మద్దతు ఉంది. పార్టీల వారీగా చూస్తే బీజేపీకి 86, కాంగ్రెస్కు 26, తృణమూల్ కాంగ్రెస్కు 13, వైఎస్సార్సీపీకి 11, ఆప్కు 10, డీఎంకేకు 10, బీజేడీకి 7, ఆర్జేడీకి 5, బీఆర్ఎస్, సీపీఐ (ఎం), జేడీయూ, అన్నా డీఎంకే, సమాజ్వాదీ పార్టీలకు నాలుగు చొప్పున, జేఎంఎంకు 3, స్వతంత్రులు 3, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), ఎన్సీపీ (శరద్ పవార్), ఎన్సీపీ, సీపీఐ, ఐయూఎంఎల్ పార్టీలకు రెండు చొప్పున స్థానాలు ఉన్నాయి. 13 పార్టీల నుండి ఒక్కొక్కరు చొప్పున ఎగువ సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరితో పాటు ఏడుగురు నామినేటెడ్ సభ్యులు కూడా ఉన్నారు. గత నెలలో ఖాళీ అయిన 11 స్థానాలకు రాబోయే నెలల్లో ఎన్నికలు జరుగుతాయి. వీటిలో ఎన్డీఏకు 8, ఇండియా కూటమికి 3 స్థానాలు లభిస్తాయి. కాంగ్రెస్కు తెలంగాణ నుండి ఒక స్థానం దక్కుతుంది. దీంతో ఆ పార్టీ బలం 27కు పెరుగుతుంది. రాజ్యసభలో ప్రతిపక్ష నేత హోదాను నిలుపుకోవాలంటే ఆ పార్టీకి 25 స్థానాలు ఉంటే చాలు.

'ఆంక్షల' రుణమాఫీ.. ఆర్థికభారం తగ్గించుకునేందుకు కఠిన నిబంధనలు!

ఎన్నికలప్పుడు కోతలపై మాట్లాడని కాంగ్రెస్
అధికారంలోకి వచ్చాక ఎడాపెడ కోతలు
పీఎం కిసాన్, రేషన్‌కార్డు లింకుతో రైతులకు తీవ్ర నష్టం

హైదరాబాద్,: ఎన్నికలకు ముందు రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ ఆశపెట్టిన కాంగ్రెస్ పార్టీ తీరా అధికారంలోకి వచ్చాక కొందరికే పరిమితం చేస్తున్నది. అప్పుడు ఎలాంటి ఆంక్షలు పెట్టబోమని చెప్పి.. ఇప్పుడు ఎడాపెడ కోతలు పెడుతున్నది. సోమవారం ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలే ఇందుకు నిదర్శనం. రుణమాఫీకి కుటుంబాన్ని గుర్తించేందుకు రేషన్‌కార్డును లింకు చేయడం, పీఎం కిసాన్ నిబంధనలను అమలు చేస్తామని పేర్కొనడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమనే విమర్శలొస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తమను తీవ్రంగా మోసం చేసిందనే ఆగ్రహం రైతుల్లో వ్యక్తమవుతున్నది. రుణమాఫీలో పేర్కొన్న పలు నిబంధనలు రైతులను ఇబ్బంది పెట్టేలా ఉండటమే ఇందుకు కారణం. నిజానికి రుణమాఫీలో ఆంక్షలు పెట్టాలని ప్రభుత్వం ఎప్పుడో నిర్ణయించింది. పీఎం కిసాన్ నిబంధనలు అమలు చేస్తారంటూ నెల రోజుల క్రితమే తమ అనుకూల మీడియాకు లీకులు అందించారు. ఇప్పుడు ఆ ప్రకారమే ఆంక్షలు పెట్టి రుణమాఫీ అమలు చేస్తున్నది. తద్వారా మమ అనిపించి ప్రభుత్వంపై భారం పడకుండా, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామంటూ ప్రచారం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నదనే విమర్శలొస్తున్నాయి.

కోతలు పెట్టి.. ఆర్థిక భారం తప్పించుకునేలా..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీకి దాదాపు రూ.40 వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయనే అంచనాలున్నాయి. అది కూడా ఆగస్టు 15లోపు ఒకే విడతలో మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో తక్కువ సమయంలో అంత భారీ మొత్తం నిధులు సమకూరడం అసాధ్యంగా మారింది. దీంతో ప్రభుత్వం కోతలపై దృష్టి పెట్టిందనే విమర్శలొస్తున్నాయి. ఆర్థిక భారాన్ని తప్పించుకునేందుకు ఎక్కడ కోతలు పెట్టాలనేదానిపై కసరత్తు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల మాట్లాడుతూ.. రుణమాఫీకి రూ.31వేల కోట్లు అవసరం అవుతాయని చెప్పారు. ఆ నిధులు కూడా సమీకరించే సత్తా లేకపోవడంతో మరింత మందికి కోతలేస్తున్నారని, రేషన్‌కార్డు లింకు, పీఎం కిసాన్ నిబంధనలను అమలు చేస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. ఈ రెండు నిబంధనలతో రుణమాఫీ అర్హుల సంఖ్య సగానికి సగం తగ్గిపోతుంది. అప్పుడు ప్రభుత్వంపై ఆర్థిక భారం కూడా సగానికి సగం తగ్గిపోతుంది.

ఓటరు జాబితా ఆధారంగా బీసీగణన.. మరో హామీకి మంగళం పలికినట్టేనా

బీసీలకు రిజర్వేషన్ 24% మించే చాన్సే లేదు
కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 42% రిజర్వేషన్ హామీ
తాజా లెక్కలతో హామీకి మంగళం పలికినట్టేనా?
స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు
ఓటర్ల లెక్కల ఆధారంగా నిర్ణయించే యోచన

హైదరాబాద్, : మరో హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడినట్టే కనిపిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించింది. అయితే 42 కాస్తా తిరిగేసి 24గా మార్చేందుకు ముందుకు సాగుతున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీ కులగణన చేసి, జనాభా శాతాన్ని తేల్చి వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించింది. కానీ ఇతర రాష్ట్రాల్లో కోర్టు తీర్పులు రిజర్వేషన్లు 50 శాతం దాటవద్దని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇక్కడ కూడా 50 శాతం దాటకుండా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించినట్టుగా విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ మేరకు సోమవారం పంచాయతీరాజ్, బీసీ కమిషన్ అధికారులతో జరిగిన సమావేశంలో ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చినట్టు సమాచారం. బీహార్ సహా పలు రాష్ట్రాల్లో కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచి నా కోర్టులు ఆ రిజర్వేషన్లను కొట్టివేశాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని స్ప ష్టం చేశాయి. రాజ్యాంగం ప్రకారం 50 శాతం రిజర్వేషన్‌లు దాటవద్దని సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చినందున బీసీలకు 24 శాతం కంటే ఎక్కువ సాధ్యం కాదని ప్రాథమికంగా ఒక నిర్ణయానికి వచ్చారు. స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ఓటరు జాబితా ప్రకారం తేల్చాలని ప్రాథమికంగా ఒక అవగాహనకు ప్రభు త్వం వచ్చినట్టు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారికంగా నిర్ణయం తీసుకొని రిజర్వేషన్లను ఖరారు చేయనున్నది. ఓట రు జాబితా ఆధారంగా వేసిన లెక్కల్లో ఎస్సీ, ఎస్టీలకు ఎంత జనాభా ఉంటే అంత రిజర్వేషన్‌ను ఆయా పంచాయతీ లు, మండలాలు, జిల్లాలను ప్రాతిపదిక తీసుకొని అమలు చేస్తారు. 50 శాతంలో మిగిలిన రిజర్వేషన్‌ను బీసీలకు కేటాయిస్తారు. దీని ద్వారా సగటున బీసీలకు 24 శాతం మించకపోవచ్చని సామాజిక వేత్త లు అంచనా వేస్తున్నారు. గతంలో కూడా ఇదే విధానాన్ని అమలు చేశారని గుర్తు చేస్తున్నారు. గ్రామ స్థాయిలో అందుబాటులో ఉన్న గ్రామ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశవర్కర్ల ద్వారా పార్లమెంట్ ఎన్నికల ఓటరు జాబితాను ప్రామాణికంగా చేసుకొని లెక్కలు తీయనున్నారు. దీంతో బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఉత్తి మాటే కానున్నదని బీసీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే పంచాయతీలు, మండలాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు పూర్తిగా మారే అవకాశాలు ఉంటాయని అధికారులు చెప్తున్నారు.

'నింగిలో నివాసం'.. బెంగళూరు కంపెనీ ప్రయత్నం



బెంగళూరుకు చెందిన స్టార్టప్ ఆకాశలబ్ధి వినూత్న ప్రయత్నం చేస్తోంది. వ్యోమగాములు, పరిశోధకులు, అంతరిక్ష పర్యాటకులకు ఆతిథ్యం ఇవ్వడానికి అంతరిక్షంలో నివాసాలను నిర్మించడానికి ప్రయత్నిస్తోంది. ఆరు నుంచి 16 మందికి వసతి కల్పించేలా అంతరిక్ష నివాస పరిష్కారాన్ని రూపొందిస్తోంది ఆకాశలబ్ధి. దీనికి సంబంధించిన వివరాలను లింక్డ్ఇన్‌లో వెల్లడించింది. దీన్ని 'తారల మధ్య ఇల్లు'గా పేర్కొంది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. 'అంతరిక్ష్ హబ్' పేరుతో ఆవాస నమూనాను ఆకాశలబ్ధి సిద్ధం చేసింది. 'అంతరిక్ష్ హబ్' అనేది విస్తరించదగిన షెల్ వంటి నిర్మాణం. ఇది అసాధారణమైన అంతరిక్ష శిధిలాలు, రేడియేషన్ నుంచి రక్షణ కల్పిస్తుంది. అంతరిక్షంలో నివాసంతో పాటు బహుళ ప్రయోజనాల కోసం వినియోగించేలా దీని డిజైన్‌ను రూపొందిస్తున్నారు. 'అంతరిక్ష్ హబ్'ని మైక్రోగ్రావిటీ ప్రయోగాలు, ఉపగ్రహ నిర్వహణ, కక్ష్య రవాణా నిల్వ కోసం ఉపయోగించవచ్చు. తాము చేస్తున్న ప్రయత్నం మున్ముందు చంద్రుడిపైనా ఆవాస అన్వేషణకు తోడ్పడుతుందని కంపెనీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. నిర్మాణం అనుకున్న గమ్యాన్ని చేరుకున్న తర్వాత పూర్తిగా ఏర్పాటు చేయడానికి సుమారు ఏడు రోజులు పడుతుందని ఆకాశలబ్ధి సీఈవో సిద్దార్థ్ జెనా చెప్పారు. కాగా మిషన్ కోసం స్లాట్‌ను బుక్ చేయడానికి ఈ కంపెనీ ఇలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ఎక్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

2026 నాటికి భోగాపురం ఎయిర్పోర్టు పూర్తి



అమరావతి ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకమైన భోగాపురం ఎయిర్పోర్టు పూర్తయితే ఇక్కడి యువత వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని సీఎం చంద్రబాబు అన్నారు. '2026 జూన్ నాటికి విమానాశ్రయం తొలిదశ పూర్తి చేస్తాం. పారిశ్రామికంగా ఎదిగేందుకు ఈ ప్రాంతానికి మంచి అవకాశాలున్నాయి. భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణం కూడా జరగాలి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అన్నీ మొదటి నుంచి చేయాల్సి వస్తోంది' అని భోగాపురం పర్యటనలో వ్యాఖ్యానించారు. ఈ ఎయిర్ పోర్ట్ పూర్తయితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. దీనిని పూర్తి చేయించే బాధ్యత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుపై ఉందన్నారు. హెలికాప్టర్ ద్వారా విమానాశ్రయం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం కీలకమన్నారు. ఈ ప్రాంతానికి భోగాపురం గ్రోత్ ఇంజిన్గా పని చేస్తుందన్నారు. విమానాశ్రయం పూర్తయితే ఈ ప్రాంతం ఎకనమిక్ హబ్గా మారుతుందన్నారు. చుట్టుపక్కల ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడికి ముందుకొచ్చిన అమెరికా టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం

అమెరికా టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్స్ రూ.500 కోట్ల పెట్టుబడితో తెలంగాణలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రమల క్లస్టర్‌ను ప్రారంభిస్తుందని తెలిపారు. గురువారం నాడు మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులు, భారతీయ భాగస్వామి పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు మంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. రానున్న మూడేళ్లలో 700 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని అన్నారు. అనంతరం తెలంగాణలో పెట్టుబడులకు అంగీకరించిందని మంత్రి తెలిపారు. డేటా ట్రాన్స్‌మిషన్, నెట్ వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ గ్లోబల్ లీడర్‌గా ఉంది. ఇప్పుడా కంపెనీ పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరత లేదని వెల్లడించారు. సమావేశంలో పీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు, డైరెక్టర్ నమ్యుత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డెనిస్ మొటావా,సియాన్ ఫిలిప్స్, జో జోగ్భి, అశోక్ పెర్సోత్తమ్, తదితరులు పాల్గొన్నారు.ఽ

నీట్ వివాదంపై సుప్రీంకోర్టు విచారణ.. ఏం తేల్చిందంటే..!

దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న నీట్ వివాదంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. మే 5న మెడికల్ ప్రవేశ పరీక్ష కోసం జరిగిన అవకతవకలు పరిష్కరించేందుకు సుప్రీంకోర్టు నీట్-యూజీ విచారణను వచ్చే గురువారం (జూలై 18కి) వాయిదా వేసింది. ఈ వ్యవహారంపై జరుగుతున్న విచారణకు సంబంధించి నివేదికను సీబీఐ కోర్టుకు సమర్పించింది. శుక్రవారమే విచారణ చేపడతామని న్యాయస్థానం చెప్పినప్పటికీ.. సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు వాయిదాను పొడిగించింది. జూలై 8న ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ వ్యవహారంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ స్పందనలు తెలియజేశాయని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆ అఫిడవిట్లు పిటిషన్‌దారులకు ఇంకా చేరలేదని.. వాటిని పరిశీలించేందుకు వీలుగా సమయమిస్తూ తదుపరి విచారణ జూలై 18కి వాయిదా వేస్తున్నట్లు చంద్రచూడ్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే లీకైన ప్రశ్నపత్రం బీహార్‌లోని ఒక్క పరీక్ష కేంద్రానికే పరిమితమైందని, విస్తృతంగా వ్యాప్తి చెందలేదని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ సుప్రీంకోర్టుకు తెలియజేసినట్లు సమాచారం. అంతేకాకుండా సోషల్ మీడియాలోనూ ఇది వ్యాప్తి చెందలేదని పేర్కొన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన నివేదికను ధర్మాసానానికి సీబీఐ సీల్డ్ కవర్‌లో గురువారం అందజేసింది.

సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకురండి.ఽ

బండి సంజయ్‌కు కేటీఆర్ లేఖ



ఈసారి కేంద్ర బడ్జెట్‌లో సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకురావాలని.. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పదేళ్లుగా ప్రతి బడ్జెట్‌లో కేంద్రం తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. అనేక సార్లు పవర్‌లూమ్ క్లస్టర్ కోసం పది సార్లు కేంద్రానికి లేఖలు, స్వయంగా కలిసి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఈసారి అయినా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తెప్పించండి అంటూ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని బండి సంజయ్‌కు సూచించారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఇక్కడి నేతన్నల కష్టాలు కొంత మేరకు తీరుతాయన్నారు. క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన నైపుణ్యం కలిగిన కార్మికులు, వనరులు ఈ ప్రాంతంలో పుష్కలంగా ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలకుల వైఫల్యం వల్ల చేనేత రంగం సంక్షోభంలో ఉందని విమర్శించారు. నేతన్నలను ఆదుకోవడంలో రాష్ట్ర సర్కారు ఫెయిల్ అయిందన్నారు. ఈ సారి కేంద్ర బడ్జెట్ లో సిరిసిల్లకు గుడ్ న్యూస్ వచ్చేలా చూడాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు సూచించారు.

నైపుణ్యమున్న జనాభా దేశానికి ప్రయోజనమే!

భారతీయ శ్రామిక శక్తిలో నైపుణ్యం లేకపోవడం పెద్ద సవాలు. భవిష్యత్తులో సృష్టించబడే కొత్త ఉద్యోగాలలో చాలావరకు అత్యంత నైపుణ్యం కలిగి ఉంటాయి. తక్కువ మానవ మూలధనం, నైపుణ్యాల కొరత కారణంగా భారతదేశం ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోవచ్చు. అందువల్ల, భారతీయ శ్రామిక శక్తిని సమర్థవంతంగా నైపుణ్యం కలిగినదిగా చేయడానికి ఆరోగ్యం విద్య అవకాశాలు గణనీయంగా మెరుగుపరచాలి. భారతదేశంలో జనాభా పరివర్తన ప్రయోజనాలను పొందడంలో భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ స్వభావం మరొక అడ్డంకి. పారిశ్రామికీకరణ, గ్లోబలైజేషన్, నాల్గవ పారిశ్రామిక విప్లవం సాంకేతిక పురోగతి కారణంగా భవిష్యత్ వృద్ధి నిరుద్యోగంగా మారుతుందనే ఆందోళన పెరుగుతోంది. స్థిరమైన అభివృద్ధి కోసం జనాభా సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి పెట్టడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారు.

నైపుణ్యాలను పెంపొందించాలి

దేశ ఆర్థికాభివృద్ధిలో మానవ వనరుల ప్రాముఖ్యత ఎక్కువ. మానవ అభివృద్ధి అనేది సమాజంలోని ప్రజలందరి జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంచే ప్రక్రియ. అత్యున్నత నైపుణ్యం కలిగిన మానవ వనరుల ఆధారిత దేశాలు జపాన్, దక్షిణ కొరియా, చైనా, జర్మనీ యునైటెడ్ స్టేట్స్. అవి నైపుణ్యం కలిగిన మానవ వనరుల కారణంగానే అభివృద్ధి చెందిన దేశాలుగా మారాయి. కాబట్టి ఏ దేశంలో అయినా మానవ మూలధనాన్ని మెరుగుపరచడం అవసరం. భారతదేశ జనాభాలో 62.5% మంది 15-59 సంవత్సరాల వయసులో ఉన్నారు. ఇది నిరంతరం పెరుగుతోంది. 2036 నాటికి ఇది సుమారుగా 65% కి చేరుకుంటుంది. ఎకనామిక్ సర్వే 2018-19 ప్రకారం, భారతదేశ జనాభా డివిడెండ్ 2041 నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. ఆ సమయంలో పని చేసే వయస్సు వాటా, అనగా 20-59 సంవత్సరాల, జనాభా 59%కి చేరుతుందని అంచనా. ప్రపంచంలో అత్యంత తక్కువ వృద్ధాప్య జనాభా కలిగిన దేశాలలో భారతదేశం ఒకటి. 2020 నాటికి, భారతదేశంలో మధ్యస్థ వయస్సు కేవలం 28 సంవత్సరాలు మాత్రమే. అదే చైనా, యుఎస్‌లలో 37, పశ్చిమ ఐరోపాలో 45, జపాన్‌లో 49 సంవత్సరాలుగా ఉంది. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ సంస్థ, భారతదేశంలో డెమోగ్రాఫిక్ డివిడెండ్‌పై చేసిన అధ్యయనం ప్రకారం, దేశంలో డెమోగ్రాఫిక్ డివిడెండ్ అవకాశాలు 2005-06 నుండి 2055-56 వరకు ఐదు దశాబ్దాల పాటు అందుబాటులో ఉంటాయి. ఇది ప్రపంచంలోని ఇతర దేశాల కంటే ఎక్కువ. పని చేసే వయస్సు జనాభాలో 65% కంటే ఎక్కువ మందితో భారతదేశం ఆర్థిక సూపర్ పవర్‌గా ఎదుగుతుంది. రాబోయే దశాబ్దాలలో ఆసియా సంభావ్య శ్రామికశక్తిలో భారతదేశం సగానికి పైగా సరఫరా చేస్తుంది. అందువల్ల ప్రజలకు నైపుణ్యాలను పెంపొందించడానికి భారతదేశం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

ప్రపంచ విధానాలను నేర్చుకోవాలి!

యూఎన్‌డీపీ వారి మానవ అభివృద్ధి సూచికలో భారతదేశం 193 దేశాలలో 134 స్థానంలో ఉంది. ఇది ఆందోళనకరమైనది. జనాభా కోసం లాభదాయకమైన ఉపాధి అవకాశాలను సృష్టించగలిగితేనే జనాభా డివిడెండ్ పూర్తిగా గ్రహించబడుతుంది. అందువల్ల, భారతీయ శ్రామిక శక్తిని సమర్థవంతంగా నైపుణ్యం కలిగినదిగా చేయడానికి ఆరోగ్యం విద్య అవకాశాలు గణనీయంగా మెరుగుపరచాలి. భారతదేశంలో యువతకు ఉపాధి కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు పెంచాలి. దీని కోసం కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి దేశంలో 50 కోట్ల మందికి నైపుణ్యాలను పెంచడం అనే లక్ష్యంతో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ని స్థాపించింది. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యలో సరైన పెట్టుబడులు పెట్టడం ద్వారా విద్యా స్థాయిలను మెరుగుపరచాలి. మెరుగైన విద్యా వ్యవస్థతో మాత్రమే భారత్ జనాభా డివిడెండ్‌ను పొందగలదు. పెరిగిన శ్రామిక శక్తి తగినంత నైపుణ్యం, విద్యావంతులకు లాభదాయకమైన ఉపాధిని అందించకపోతే, మనం జనాభా విపత్తును ఎదుర్కొంటాము. జపాన్, కొరియా వంటి దేశాల నుండి ప్రపంచ విధానాల నుండి నేర్చుకోవడం, దేశీయ సంక్లిష్టతలను పరిగణనలోకి తీసుకుని పరిష్కారాలను రూపొందించడం ద్వారానే, మనం జనాభా డివిడెండ్ ప్రయోజనాలను పొందగలుగుతాము.

సస్పెన్షన్లు సరే.. శిక్షలు పడతాయా!

రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఏసీబీ దాడులు పెరిగిపోయాయి. ఆరు నెలల్లోనే 70 మందికి పైగా లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు. మరికొందరిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేశారు. ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు చేస్తున్నారు. సాక్ష్యాధారాల కోసం వీడియోలు రికార్డు చేస్తున్నారు. అరెస్టులతో సరిపెట్టకుండా వారి ఆస్తులు, బినామీల వివరాలు ఆరా తీస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బులు, బంగారం, భూములు, స్థిర చరాస్తులను లెక్కగడుతున్నారు. ఏసీబీ కేసు నమోదు కాగానే సంబంధిత శాఖలు వారిని సస్పెండ్ చేస్తున్నాయి. అయితే ఏసీబీ కేసుల చరిత్రను పరిశీలిస్తే... అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన వారిలో కొందరికి మాత్రమే శిక్షలు పడుతుండగా.. మరికొందరు ఎలాంటి చర్యలు లేకుండా మళ్లీ ఉద్యోగంలో చేరుతున్నట్లు తెలుస్తున్నది. మరికొందరిపై విచారణకు అసలు ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వడం లేదు. దీంతో లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డ వారిపై కచ్చితంగా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం, ఏసీబీ వ్యవహరించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

రెండు రకాల కేసులు..

సాధారణంగా ఏసీబీ అధికారులు రెండు రకాల కేసులు నమోదు చేస్తారు. ఇందులో మొదటిది.. లంచం అడుగుతున్నారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. సంబంధిత ఉద్యోగులను లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం. దీన్ని ట్రాప్ కేసు అని పిలుస్తారు. రెండోది ఆదాయానికి మించిన ఆస్తుల కేసు. అవినీతి చేసి ఆస్తులు సంపాదించినట్టు కంప్లైంట్ వస్తే మొదట వివరాలు సేకరించి.. ఆ తర్వాత వారి ఇండ్లు, బంధువులు, బినామీల ఇండ్లపై ఒకేసారి దాడులు చేశారు. డబ్బు, పత్రాలు, బంగారం అన్నీ స్వాధీనం చేసుకుంటారు. ఆ తర్వాత వారి జీతం, ఇతర అధికారిక ఆదాయాలూ అన్నీ లెక్కవేసి, అంతకంటే ఎక్కువ ఉంటే అది ఎలా వచ్చిందో విచారణ జరుపుతారు. సరైన కారణాలు చెప్పకుంటే ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని కేసు పెడతారు.

శిక్షలు పడుతున్నది కొందరికేనా!

లంచం తీసుకుంటూ లేదా ఆదాయానికి మించి ఆస్తుల వ్యవహారంలో ఏసీబీకి పట్టుబడుతున్న వారిలో చాలా మందికి శిక్షలు పడడం లేదనే చర్చ జరుగుతున్నది. సగం మందిపైనే నేర నిరూపణ జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. అప్పటికప్పుడు శాఖాపరంగా సస్పెన్షన్ కు గురైనా.. ఆ తర్వాత ఏడాదికో, రెండేళ్లకో ఎలాగోలా విధుల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ లో ప్రతి వంద మందిలో 52 మందిపై కేసులు రుజువు అవుతుండగా.. తెలంగాణలో వందలో 63 మంది కేసులు రుజువు అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ట్రాప్ కేసుల్లో 65 శాతం శిక్షలు పడుతుంటే.. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో 12 శాతం కూడా శిక్షలు పడనట్లు తెలుస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి సుమారు రెండు వేలకు పైగా ఏసీబీ కేసులు పెండింగ్ లో ఇంకా పెండింగులోనే ఉండడం గమనార్హం. ఏసీబీ కేసుల్లో చిన్నస్థాయి ఉద్యోగులకే శిక్షలు పడుతున్నాయని, వారిపైనే చర్యలు తీసుకుంటున్నారనే అభిప్రాయాలున్నాయి. ప్రభుత్వ అధికారులపై ప్రాసిక్యూషన్ జరపాలంటే సర్కారు అనుమతి కావాలన్న నిబంధన కొందరికి వరంగా మారుతున్నదని, ఏసీబీకి పట్టుబడిన వారు తమ పలుకుబడిని ఉపయోగించి, రాజకీయ నేతల ద్వారా ఒత్తిళ్లు చేయించి ఉన్నతాధికారులు ప్రాసిక్యూషన్కు అనుమతివ్వకుండా చూసుకుంటున్నారనే చర్చ సైతం ఉన్నది. దీనివల్ల కేసులు ఏండ్ల తరబడి పెండింగ్లో పడిపోతున్నాయి. కొన్ని కేసులైతే కోర్టు విచారణకు వెళ్లకుండానే మూసివేస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో ఒక్క రెవెన్యూ శాఖలోనే 50కి పైగా ఏసీబీ కేసులను మూసివేశారనే చర్చ ఉన్నది.

విచారణ ఆలస్యమవుతుండడంతో..

నిబంధనల ప్రకారం ఏసీబీ నివేదికపై ట్రాప్ కేసులో పట్టుబడ్డ వారిపై మూడు నెలల్లో, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆరు నెలల్లో ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాలా సందర్భాల్లో నెలల తరబడి విచారణ సాగుతుండడంతో చాలా మంది తప్పించుకుంటున్నారనే చర్చ ఉన్నది. ఏడాదికి పైగా విచారణ కొనసాగితే కేసు వీగిపోయే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. సాక్ష్యాలు తారుమారు కావడం, సాక్ష్యులు ఎటో వెళ్లిపోవడం, బాధితులు, నిందితుల మధ్య ఒప్పందాలు కుదరడం, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి విచారణను ప్రభావితం చేయగలగడం.. ఇలా అనేక కారణాలతో కేసులు నీరుగారిపోతాయని పేర్కొంటున్నారు.

ఇలా చేస్తేనే ప్రయోజనం..

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ హెల్ప్ లైన్ నంబర్ 1064 సేవలు ప్రస్తుతం 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. లంచం కోసం అధికారులు వేధిస్తే.. ఈ నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఏటేటా తమ ఆస్తిపాస్తులను రిటర్న్స్ రూపంలో చూపించాల్సి ఉండగా.. అది జరగడం లేదు. దీన్ని కచ్చితంగా పాటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అవినీతికి పాల్పడే అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసివేసే చట్టం తీసుకురావాలనే డిమాండ్ సైతం ఉన్నది.

నెరవేరిన ఉపాధ్యాయుల ప్రమోషన్ల కల



దశాబ్దాల కాలం పాటు ఉపాధ్యాయ లోకం ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతుల కల నెరవేరడంతో టీచర్లు ఆనందోత్సహాల్లో మునిగితేలుతున్నారు. గత పదేళ్లుగా పదోన్నతులు లేక ఐదేళ్లుగా బదిలీలు లేక నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్న టీచర్ల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్రియను పూర్తి చేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పదోన్నతులు, బదిలీలు పొంది నూతన పాఠశాలల్లో చేరిన టీచర్లు బోధనపై దృష్టి సారించనున్నారు. గౌరవ ముఖ్యమంత్రి వద్దనే విద్యాశాఖ ఉండడంతో, వారు దృఢ సంకల్పంతో వెనుకంజ వేయక టీచర్ల పదోన్నతులు, బదిలీలు జరిపేలా సాహసోపేత నిర్ణయం తీసుకోవడం దానికి విద్యా శాఖ ఉన్నతాధికారులు కూడా పట్టుదలగా వ్యవహరించి ప్రక్రియను కొనసాగించడం వల్ల అనేక వేల మంది టీచర్లు పదోన్నతులు పొందగలిగారు, బదిలీలకు నోచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని టీచర్లందరూ పదోన్నతులు, బదిలీల కోసం సుదీర్ఘకాలం ఎదురుచూసిన మాట వాస్తవం. దీనికి కారణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమకు పదోన్నతులు, ఇతరత్రా అంశాలలో అన్యాయం జరిగిందని భావించారు. ప్రత్యేక తెలంగాణ సహకారం అయితే తమ ఆశలు నెరవేరుతాయని కలగన్నారు. తెలంగాణ ఉద్యమంలో మమేకమైనారు. ఆశించిన విధంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయింది. కానీ టీచర్ల పదోన్నతుల విషయంలో మాత్రం వారి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించలేదు, ఇతరత్రా ప్రయోజనాలు నెరవేరలేదు. ఒకవేళ ఈ దశాబ్ద కాలంలో ఏవైనా పదోన్నతులు లభించాయంటే అవి అరకొరగానే జరిగాయి.

కోర్టులూ, కేసులూ, నిరాశా...!

ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రస్తావన తెచ్చినప్పుడల్లా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్ల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య తెరపైకి వచ్చేది. ఆ విషయం కోర్టు పరిధిలో ఉండటం వల్ల అప్పటి ప్రభుత్వం కూడా ఆ విషయమై శ్రద్ధ చూపకపోవడం వల్ల అటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇటు పంచాయతీరాజ్ టీచర్లు న్యాయంగా వారికి రావలసిన పదోన్నతులను పొందలేక నష్టపోతూ వచ్చారు. 2017లో అప్పటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల వేదిక సాక్షిగా వేలాదిమంది భాషోపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేస్తామని ప్రకటించింది. అది కూడా జరగలేదు. వీటన్నిటికీ కారణం కోర్టు కేసులే. ప్రభుత్వం చొరవ తీసుకొని టీచర్లకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని భావించి గత సంవత్సరం ప్రక్రియను ప్రారంభించగా, కొంతమంది టీచర్లు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు, మార్గదర్శకాలను ఆధారంగా చేసుకుని తమకు న్యాయం జరగడం లేదని కోర్టును ఆశ్రయించారు. కోర్టు కేసుల వ్యవహారంతో విసుగు చెందిన ప్రభుత్వం వాటి పరిష్కారానికి ప్రయత్నించకుండా వదిలివేయడంతో ఆ ప్రక్రియ సజావుగా ముందుకు సాగలేదు. టీచర్ల కోర్టు కేసులు పండిట్ వర్సెస్ ఎస్జీటీ, టెట్ వర్సెస్ నాన్ టెట్, డి.ఎడ్ వర్సెస్ బి.ఎడ్‌గా సాగాయి. వీటితో పాటు 317 జీవో బాధితులు, స్పౌజ్ బాధితులు మొదలుగా కేసులు కొనసాగాయి. ఇన్ని సమస్యల నడుమ టీచర్ల పదోన్నతులు, బదిలీలు జరిగేలా లేవని భావించిన అధిక శాతం మంది టీచర్లు నిరాశ చెందారు. ప్రభుత్వం కూడా ఈ విషయమై ఎటువంటి చొరవ తీసుకోలేదు.



సీఎం ఆదేశాలతో వడివడిగా...

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు పాఠశాల విద్యను బలోపేతం చేయడంపై వారు దృష్టి సారించారు. అందులో భాగంగా గతంలో వివిధ కారణాలతో కోర్టు కేసుల వివాదాలతో నిలిచిపోయిన టీచర్ల పదోన్నతులు, పండిట్, పీఈటీ పోస్టుల ఉన్నతీకరణ, బదిలీలపై ప్రత్యేక చొరవ చూపారు. ఎన్ని అవరోధాలు, ఆటంకాలు ఎదురైనా టీచర్ల పదోన్నతులు బదిలీల ప్రక్రియ సజావుగా ముందుకు సాగేలా చూడాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అవసరమైతే కోర్టుకు హాజరై విద్యాశాఖ పక్షాన సరైన సమాధానం చెప్పి ప్రక్రియ కొనసాగేలా ముందడుగు వేయాలని సూచించారు. రెండు దశాబ్దాలుగా ఉన్నతీకరణ కోసం చకోర పక్షుల్లా ఎదురు చూసిన భాషా పండితులు కల ఎట్టకేలకు నెరవేరింది. రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల పోస్టులను అప్ గ్రేడ్ చేయడంతో పండితులంతా స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందారు.

బదిలీలకు క్యాలెండర్

నిరుద్యోగులకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం టీచర్ల పదోన్నతులు బదిలీలకు సంబంధించి క్యాలెండరును విడుదల చేయాలని, గతంలో కొనసాగిన నెలవారీ పదోన్నతుల ప్రక్రియను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. దొడ్డిదారి బదిలీలకు ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా బదిలీలు పదోన్నతులు నిర్వహించడంపై ఉపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారు. ఇదే ప్రక్రియను భవిష్యత్తులో కొనసాగించాలని కోరుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆశిద్దాం...

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com